f t /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

కరీంనగర్
మంగళవారం
31-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 272
పేజీలు : 8

KARIMNAGAR | HYDERABAD | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

అశ్వయుజ మాసం, మంగళవారం, తిథి తదియ సా.09.30 వరకు, నక్షత్రం: రోహిణి, ఉ:04.01 వరకు, వర్జ్యం: ఉ.09.43-11.21 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.34-09.20 వరకు, రాహుకాలం: మ.02.50-04.16 వరకు



## వందే సాధారణ్ రైళ్లు వచ్చేస్తున్నాయ్..

వివరాలు.. 2లో

# తస్మాత్ జాగ్రత్త!



గెలవడం చేతగాక కత్తులతో దాడులా..?

కాంగ్రెస్‌పై సీఎం ఫైర్

మాకు తిక్కనే రేగితే.. దుమ్ము దుమ్మే రేగాలి..

## ఎంపీ ప్రభాకర్ రెడ్డిపై దాడి.. ఇది నాపై జరిగిన దాడి : సీఎం కేసీఆర్

మనం సమస్యల మీద యుద్ధం చేస్తున్నాం

ప్రజలు గెలిపిస్తే గెలిచాం.. చేతనైనకాడికి సేవ చేశాం

ఎన్నడు మనం హింసకు దిగలేదు

ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలి..

ఇచ్చిన ప్రతీ హామీ నెరవేరుస్తాం

ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

### ఎంతో అభివృద్ధి సాధించాం

తెలంగాణ మినహా ఏ రాష్ట్రంలోనూ 24 గంటల కరెంట్ లేదు

తలసరి ఆదాయంలో టాప్ : సీఎం కేసీఆర్

**నిజామాబాద్, అక్టోబర్ 30 (మనం న్యూస్):** ఈ చేతగాని దద్దమ్మలు, వెధవలు పని చేసే చేతగాక, ఎన్నికలు ఫేస్ చేసే దమ్ము లేక హింసకు, దాడులకు దిగజారుతున్నారు అని సీఎం కేసీఆర్ ధ్వజమెత్తారు. కత్తులు పట్టి మా అభ్యర్థుల మీద దాడి చేస్తున్నారు. కత్తి పట్టుకొని పొడవాలంటే ఇంత మంది మి ఉన్నాం.. మాకు చేతులు లేవా..? మొండిదో లండిదో మాకో కత్తి దొరకదా..? ఒక వేళ మాకు తిక్కనే రేగితే.. దుమ్ము దుమ్మే రేగాలి ఈ రాష్ట్రంలో. తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరిస్తున్నాను. ఇవాళ దుబ్బాక అభ్యర్థి మీద జరిగిన దాడి.. ప్రభాకర్ రెడ్డి మీద కాదు.. కేసీఆర్ మీద దాడి జరిగిందని మనవి చేస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు. సోమవారం బాన్సువాడ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

దురదృష్టం ఏంటంటే.. చేతగాని దద్దమ్మ ప్రతిపక్ష పార్టీలు, చేతగాని వెధవలు సిద్దిపేట జిల్లాలో దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై కత్తిపోట్లు పొడిచి దారుణానికి పాల్పడ్డారని కేసీఆర్ మండిపడ్డారు. ఇంతకుముందే హైదరాబాద్‌కు తరలించారు. నేను జుక్కల్లో ఉన్నప్పుడే వార్త వచ్చింది. వాస్తవానికి అక్కడికి వెళ్లాలనుకున్నాను. అక్కడ హరీశ్‌రావు, మిగతా మంత్రులు ఉన్నారు. ప్రభాకర్‌రెడ్డి ప్రాణానికి ఇబ్బంది లేదని చెప్పారు. మీ కార్యక్రమం ముగించుకొని రండి మేమంతా ఉన్నాం.. ప్రాణానికి ప్రమాదం లేదని ..మిగతా 2లో



## గ్యారేజీలో మంటలు

22 బస్సులు దగ్ధం

పూర్తిగా కాలి బూడిదైన 18 బస్సులు

మరో నాలుగు బస్సులు మాత్రం మంటలు అంటుకొని పాక్షికంగా దెబ్బ తిన్నాయి

**బెంగళూరు, అక్టోబర్ 30 :** కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఓ గ్యారేజీలో మంటలు చెలరేగడంతో 22 బస్సులు దగ్ధమయ్యాయి. వీరభద్రగనగర్‌లోని గ్యారేజ్‌లో బస్సులకు వెల్డింగ్ పనులు చేస్తున్న సమయంలో ..మిగతా 2లో



## సుస్థిర ప్రభుత్వం వల్లే వేగంగా దేశాభివృద్ధి

రూ.5,950 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన

**మెహసానా, అక్టోబర్ 30 :** ప్రజలు సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం వల్లే దేశంలో వేగంగా అభివృద్ధి జరుగుతోందని, ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు దక్కుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని గుజరాత్‌లో ..మిగతా 2లో

## వీధి పోరాటాలు వద్దు..


న్యాయవ్యవస్థను నమ్ముకోండి

దేశ పాలనా యంత్రాంగాన్ని శానిటైజ్ చేసి పవర్ బ్రోకర్లను లేకుండా చేశాం

ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్



వివరాలు.. 2లో



## నో బెయిల్

సుప్రీంకోర్టు సిసోడియాకు లభించని ఊరట

మరో ఆరు నెలలు జైల్లోనే!

**న్యూఢిల్లీ, అక్టోబర్ 30 :** ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు నిరాశే ఎదురైంది. ఆయన బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ క్రమంలో కేసు విచారణను 6-8 నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. సీబీఐ, ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ..మిగతా 2లో

# కత్తి కలకలం

## ఎంపి కొత్తపై హత్యాయత్నం

కడుపులో గుచ్చుకున్న కత్తి.. అప్రమత్తమైన గన్‌మెన్

పోలీసుల అదుపులో నిందితుడు

ఒక్కసారిగా జిల్లాలో అలజడి

హుటాహుటిన ఆసుపత్రికి మంత్రి హరీష్

ఆసుపత్రిలో పరామర్శించిన ముఖ్యమంత్రి కేసీఆర్





**సిద్దిపేట, అక్టోబర్ 30, (మనం ప్రతినిధి):** దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో హత్యాయత్నం సంఘటన జిల్లాలో కలకలం రేపింది. ప్రశాంతంగా సాగుతున్న ప్రచారంలో దుండగుడు కత్తి దూసాడని తెలుసుకొని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా కంగుతిన్నారు. ఇప్పటి వరకు గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రచారంలో హత్యాయత్నానికి ప్రయత్నించడం అన్ని రాజకీయ పార్టీలను, ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీని తీవ్ర భయాందోళనలకు గురి చేసిందనే చెప్పవచ్చు. రోజు వారి ప్రచారంలో భాగంగా ..మిగతా 6లో

## ఎన్నికలు జరగనున్న 5 రాష్ట్రాల్లో కాంగ్రెస్‌దే గెలుపు



సీఎం కేసీఆర్‌కు ప్రజలు వీడ్కోలు చెప్పనున్నారు

ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీని వీడుతున్న ముఖ్యనాయకులు

బీఆర్ఎస్ అవినీతి అక్రమాలకు పరాకాష్ట

**హుజూర్‌నగర్, అక్టోబర్ 30 (మనంన్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనకు వీడ్కోలు చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని, కాంగ్రెస్ 70స్థానాలకు పైగా గెలిచి సునామి సృష్టించి అధికారంలోకి వస్తుందని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ 50సంవత్సరాల క్రితం నిర్మించిన నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణంపై మాట్లాడం సిగ్గు చేటని వేల కోట్ల రూపాయలతో నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్ట్ సంవత్సర కాలంలోనే పిల్లలర్లు కృంగిపోవడం బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి అక్రమాలకు పరాకాష్ట అన్నారు. సాగర్ ప్రాజెక్ట్‌లో సంవృద్దిగా నీరు ఉన్న రైతులు సాగు చేస్తున్న పంట ..మిగతా 2లో



## పుల్వామాలో మళ్లీ ఉగ్రదాడి..

వలసకూలీపై కాల్పులు

**జమ్ము, అక్టోబర్ 30 :** జమ్ముకశ్మీర్‌లో మళ్లీ ఉగ్రతూటా పేలింది. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన వలస కూలీపై దుండగులు కాల్పులు జరిపారు. పుల్వామాలో ఈ ఘటన జరగగా.. బాధితుడు అక్కడికక్కడే మృతి చెందాడు. క్రికెట్ ఆడుతున్న ఇన్‌స్పెక్టర్‌పై ఉగ్రవాదులు కాల్పులు జరిపి మరుసటి రోజే ఈ ఘటన జరగడం కలకలం రేపుతోంది. పుల్వామాలోని తుమ్చినాపోరా ప్రాంతంలో యూపీకి చెందిన వలస కూలీపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. మృతున్ని ముఖేష్‌గా గుర్తించాం. ఆ ..మిగతా 2లో

## కాంగ్రెస్‌తో దోస్తీ..

ఎన్నికల్లో పోటీకి టిజేఎస్ దూరం

కాంగ్రెస్‌తో కలిసి పనిచేయడానికి ఓకే చెప్పా

కాంగ్రెస్ ముందు ఆరు అంశాలను పెట్టాం: కోదండరామ్

వివరాలు.. 2లో





## నేడు తెలంగాణకు ప్రియాంక గాంధీ

**హైదరాబాద్, అక్టోబర్ 30 (మనం న్యూస్):** ఎన్నికల కోసం తెలంగాణ కాంగ్రెస్ సమాయత్తం అవుతోంది. ఇప్పటికే ఏఐసీసీ అగ్రనేతలతో ప్రచారంలో దూకుడు పెంచిన హస్తం నేతలు తాజాగా మహిళా ఓటర్లపై ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగా నేడు రాష్ట్రంలో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ పర్యటించబోతున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని దేవరకద్ర, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నా రు. మధ్యాహ్నం 3 గంటలకు దేవరకద్రకు చేరుకుని మహిళలతో ..మిగతా 2లో

### మంచిమాట

శత్రువు నిన్ను ఎంత బాధపెట్టినా
శత్రువు ముందు బాధపడకు
ఎందుకంటే నీ బాధ వారికి ఇంకా
సంతోషాన్ని ఇస్తుందే కానీ
కనికరించేలా చేయదు కష్టమో,
నష్టమో నవ్వుతూనే ఉండు నీ నవ్వే
వారి గుండెలో మంట పెట్టేది.

శుభోదయం

## మాట ఇస్తున్నా తప్పేది లేదు..



పాలేరుకి ఆరు గ్యారెంటీలకు గ్యారెంటీ ఇస్తున్నా

ఎమ్మెల్యే అయిన ఏడాదిలోనే అమలు చేసి చూపిస్తా

కాంగ్రెస్ పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వివరాలు.. 2లో



## నేడు హుజూర్‌నగర్‌కు సీఎం కేసీఆర్

సభాస్థల ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే సైదిరెడ్డి

2





## గెలుపు మనదే

బిఆర్ఎస్ పట్ల ప్రజలు విసిగిపోయారు

కాంగ్రెస్ వాపును చూసి బలుపు అనుకుంటోంది

బండి సంజయ్‌కుమార్

**కరీంనగర్, అక్టోబర్ 30 (మనం న్యూస్):** కేసీఆర్ ప్రభుత్వం పట్ల ప్రజలు ..మిగతా 2లో

మనం కరీంనగర్ ఎడిషన్
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
కేంద్రంగా వెలువడుతున్న

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్ & ఎడ్యుకేషన్, సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి, టౌన్, రూరల్, రామడుగు
పెద్దపల్లి : పెద్దపల్లి ఆర్.సి, టౌన్ & రూరల్, జూలపల్లి, పాలకుర్తి, అంతర్గాం, గోదావరిఖని టౌన్, జ్యోతినగర్, రామగుండం, 8 ఇన్‌క్లైయిన్ కాలని, కమాన్‌పూర్
రాజన్న సిరిసిల్ల : సిరిసిల్ల టౌన్, తంగళ్ళపల్లి, వేములవాడ (ఆర్.సి), రుద్రంగి, చందుర్తి, వేములవాడ టౌన్ & రూరల్, కోనారావుపేట, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, బోయినిపల్లి.
జగిత్యాల : జగిత్యాల టౌన్ & క్రైమ్, మేడిపెల్లి, కోరుట్ల రూరల్, ఇబ్రహీంపట్నం, గొల్లపల్లి, సారంగాపూర్, మల్యాల, కొడిమ్యాల, ఎండపల్లి
నిజామాబాద్ : నిజామాబాద్ క్రైం, టౌన్, రూరల్, బాల్కొండ, కమ్మర్‌పల్లి, మోర్తాడ్, నవీపేట్, వేల్పూర్, ఆర్మూర్ టౌన్, రూరల్, మాక్లూర్, నందిపేట్.
ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్‌తో పాటు మండల విలేఖరులు కావలెను.

మనం
తెలుగు దినపత్రిక
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
పాయింట్రిష్ట్ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
కె. తిరుపతి రెడ్డి, మేనేజర్, బ్యూరో ఇంచార్జి
సెల్ : 83339 98076

## గ్యారేజీలో మంటలు

**(మొదటిపేజీ తరువాయి)**

ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు. ఈ దుర్ఘటనపై ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం.. పార్కింగ్ చేసిన బస్సులకు వెల్డింగ్ చేస్తున్న సమయంలో నిప్పు రవ్వలు చెలరేగి.. అవి మిగతా వాహనాలకు వ్యాపించడం వల్లే భారీ నష్టానికి దారితీసిందని అనుమానిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ప్రమాదం సమయంలో అక్కడ పెద్ద ఎత్తున మంటలు, పొగలు వ్యాప్తి చెందాయి. గ్యారేజీలో మొత్తం 35 బస్సులు ఉండగా.. ఈ ప్రమాదంలో 22 బస్సులకు మంటలు అంటుకున్నట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. వీటిలో 18 బస్సులు పూర్తిగా కాలి బూడిదైనట్లు చెప్పారు. మరో నాలుగు బస్సులు మాత్రం మంటలు అంటుకొని పాక్షికంగా దెబ్బతిన్నాయని వివరించారు. గ్యారేజీ బహిరంగ ప్రదేశంలో ఉండటంతో మంటలను గమనించిన వెంటనే స్థానికులు అక్కడికి చేరుకొని మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నించారని తెలిపారు. ఈ దుర్ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించి స్పష్టమైన కారణాలు తెలుసుకొనేందుకు సమగ్ర దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## నో బెయిల్

**(మొదటిపేజీ తరువాయి)**

ఎస్వీ రాజు హాజరయ్యారు. మనీష్ సిసోడియా తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ తమ వాదనలను వినిపించారు. రూ.338కోట్ల బదిలీకి సంబంధించి సందేహాస్పదమైన కొన్ని అంశాలున్నందవల్లే బెయిల్‌ను తిరస్కరించామని జస్టిస్ ఖన్నా అన్నారు. విచారణ నెమ్మదిగా సాగితే సిసోడియా మళ్లీ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, ఎస్వీఎన్ భట్టిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది. తాజా తీర్పుతో సిసోడియాకు మరో ఆరు నెలల పాటు జైలులోనే ఉండనున్నారు. అయితే, ఢిల్లీలో మద్యం విధానంలో అవకతవకలు, మనీల్యాండరింగ్ కేసులో అరెస్టయిన సిసోడియా బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈ నెల ప్రారంభంలో తన తీర్పును రిజర్వ్ చేసింది. సీబీఐ, ఈడీ దాఖలు చేసిన రెండు వేర్వేరు కేసుల్లో బెయిల్ కోసం దరఖాస్తు చేశారు. ఆయన బెయిల్ పిటిషన్‌పై అక్టోబర్ 17వ తేదీతో వాదనలు ముగిశాయి. సిసోడియాను నిరవధికంగా జైల్లో ఉంచడం సాధ్యం కాదని తేల్చి చెప్పిన సుప్రీంకోర్టు.. అదే సమయంలో విచారణకు ఎంత సమయం పడుతుందని దర్యాప్తు సంస్థలను ప్రశ్నించింది. కాగా ఈ ఏడాది ఫిబ్రవరిలో మద్యం కుంభకోణంలో అరెస్టయిన సిసోడియా అప్పటి నుంచి జైల్లోనే ఉన్నారు. అరెస్టయిన సమయంలో ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వంలో సిసోడియా ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సంగతి తెలిసిందే.

## పుల్వామాలో మళ్లీ ఉగ్రదాడి..

**(మొదటిపేజీ తరువాయి)**

ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టాం. అని పోలీసులు తెలిపారు. గడిచిన 24 గంటల్లో పుల్వామాలో జరిగిన రెండో ఉగ్రదాడి ఇది. ఆదివారం ఈద్గా ప్రాంతంలో క్రికెట్ ఆడుతున్న ఇన్‌స్పెక్టర్ మస్రూర్ అహ్మద్ వానీపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు.

## 'వందే సాధారణ్' రైళ్లు వచ్చేస్తున్నాయ్

ముంబయి, అక్టోబర్ 30 : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన వందే భారత్ రైళ్లు దేశంలోని పలు రాష్ట్రాల్లోని ముఖ్య నగరాలను అనుసంధానిస్తూ సర్వీసులను అందిస్తున్నాయి. ఇప్పటి వరకు 34 వందే భారత్ రైళ్లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. త్వరలో వందే భారత్ స్లీపర్ రైళ్లు పట్టాలెక్కనున్నాయి. ఈ క్రమంలోనే రిజర్వేషన్లేని ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా 'వందే సాధారణ్' రైళ్లను భారతీయ రైల్వే తీసుకొస్తోంది. ఈ వారంలో వీటి ట్రయల్ రన్ నిర్వహించనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఇందుకోసం వందే సాధారణ్ రైలు ముంబయిలోని వాడి బందర్ యార్డుకు చేరుకుంది. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారాయి. వందే సాధారణ్ గురించి మరిన్ని విశేషాలు... వందే భారత్ రైళ్ల తరహాలోనే వీటిని కూడా డిజైన్ చేశారు. ఇందులో మొత్తం 22 కోచ్లు ఉంటాయి. వీటిలో ఎనిమిది అన్ రిజర్వుడు బోగీలు, 12 స్లీపర్ బోగీలు కాగా, మిగిలిన రెండు లోకో మోటివ్లు. పుష్-పుల్ విధానంలో రైలు పనిచేస్తుంది.

ఒకేసారి 1,800 మంది ప్రయాణించవచ్చు. గంటకు 130కి.మీ వేగంతో ఈ రైలు ప్రయాణిస్తుంది. వీటిలో ఏసీ కోచ్‌లు, ఆటోమేటిక్ డోర్లు ఉండవు. బోగీల లోపల అధునాతన సాంకేతికతతో కూడిన వసతులుంటాయి. తొలి రైలును ఢిల్లీ-ముంబయి మధ్య నడపనున్నారు. రెండో రైలును ఎర్నాకుళం-గువాహటి మధ్య ప్రారంభించనున్నట్లు సమాచారం. తొలిదశలో ఐదు మార్గాల్లో వీటిని ప్రారంభించనున్నారు. తర్వాత మరో 30రూట్లలో వీటిని ప్రవేశపెట్టాలని రైల్వే శాఖ యోచిస్తోంది. ఈ కోచ్‌లను తమిళనాడులోని పెరంబూరులో ఉన్న ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసిఎఫ్)లో డిజైన్ చేశారు. మూడు విభిన్న సాంకేతికతలతో మొత్తం 400వందల వందే సాధారణ్ కోచ్‌లను తయారు చేసేందుకు రైల్వే శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది.

## సుస్థిర ప్రభుత్వం వల్లే వేగంగా దేశాభివృద్ధి

**(మొదటిపేజీ తరువాయి)**

పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం మెహసానా జిల్లాలో రూ.5,950 కోట్లు విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. కచ్చితమైన నిర్ణయంతో గుజరాత్ ప్రజలు కొన్నేళ్లుగా సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం వల్లనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందని ప్రధాని అన్నారు. మీరు నన్ను ప్రధానిగా కంటే మీ నరేంద్రభాయ్‌గానే ఎక్కువగా ఆదరిస్తారు. మీ నరేంద్రభాయ్ ఒకసారి ప్రతిజ్ఞ చేశాడంటే.. తప్పకుండా దాన్ని నెరవేరుస్తాడని మీ అందరికీ తెలుసు. గత కొన్నేళ్లుగా గుజరాత్‌లో పెద్ద ప్రాజెక్టులను నిర్మాణం, అభివృద్ధి పనుల్లో వేగం వెనుక మీరు ఎన్నుకున్న సుస్థిర ప్రభుత్వం ఉంది. దేశం కూడా వేగంగా అభివృద్ధి చెందుతూ.. ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటుందంటే.. దానికి కారణం కేంద్రంలో కచ్చితమైన మెజారిటీతో ప్రభుత్వాన్ని నెలకొల్పేందుకు అవకాశం కల్పించిన ప్రజాశక్తి అని తెలిపారు. అంతకుముందు బనస్కాంత జిల్లా అంబాజీ నగరంలో ఉన్న అంబా ఆలయంలో ప్రధాని ప్రత్యేక పూజలు చేశారు. అంబాజీలో ప్రధాని పర్యటన సందర్భంగా ప్రజలు, బీజేపీ కార్యకర్తలు రోడ్డు ఇరువైపులా నిలబడి ఘన స్వాగతం పలికారు.

## నేడు తెలంగాణకు ప్రియాంక గాంధీ

**(మొదటిపేజీ తరువాయి)**

సమావేశం అవుతారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీమ్‌లపై అక్కడ ప్రచారం చేస్తారు. అనంతరం సాయంత్రం 4:30 గంటలకు కొల్లాపూర్ నియోజవర్గ కేంద్రంలో నిర్వహించే పాలమూరు ప్రజాభేరి సభలో పాల్గొని ప్రసంగిస్తారు.

# తస్మాత్ జాగ్రత్త



**(మొదటిపేజీ తరువాయి)**

చెప్పారు. భగవంతుడి దయతో అపాయం తప్పింది. కానీ, ఇది రాజకీయమా? అరాచకమా..? అంటూ నిప్పులు చెరిగారు కేసీఆర్. ఈ పదేండ్లలో ఎన్నో ఎన్నికలు జరిగాయి.. ఎన్నడు మనం హింసకు దిగలేదు అని కేసీఆర్ గుర్తు చేశారు. ప్రజలు గెలిపిస్తే గెలిచినం.. చేతనైన కాడికి ప్రజలకు సేవ చేసినం తప్ప.. దుర్మార్గమైన పనులు చేయలేదు. ఇవాళ దుబ్బాక అభ్యర్థి మీద జరిగిన దాడి.. ప్రభాకర్ రెడ్డి మీద కాదు.. కేసీఆర్ మీద దాడి జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ దాడులను ఆపకపోతే సెల్ఫ్ కంట్రోల్ చేసుకోకపోతే మాక్కూడా దమ్మున్నది. మేం కూడా అదే పనికి ఎత్తుకుంటే మీరు ఎక్కడ కూడా మిగలరు. దుమ్ము కూడా మిగలదని మనవి చేస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు. మేం పదవుల్లో ఉన్నామని, మాకు బాధ్యతలు ఇచ్చారని, తిరిగి ప్రజలకు సేవ చేసే పనిలో ఉన్నాం అని కేసీఆర్ తెలిపారు. కరెంట్ ఎట్ల రావాలి.. నీళ్లు ఎట్ల రావాలి.. నిజాం సాగర్ ఎట్ల నిండాలని పంటలు ఎట్ల పండాలి.. పండిన పంటలను ఎట్ల కొనుగోలు చేయాలి అనే పనుల్లో మేం ఉంటే.. మీరేమో ఈ దుర్మార్గమైన పని చేసుకుంటూ ముందుకు పోతున్నారు. ఎజెండా చెప్పండి మీకు దమ్ముంటే.. ప్రజల ముందుకు రండి.. మీ వాదన ఏంటో చెప్పండి. మా వాదన మేం చెప్తం.. ఎవర్ని గెలిపిస్తే వారు పని చేయాలి. లేకుంటే ఎవడికున్న పని వాడు చేయాలి. ఎద్దో, ఎవుసమో ఏదున్నదో అది చూసుకోవాలి. కానీ లంగచాతలు ఏంది..? గూండాగిరి ఏంది..? కత్తులు పట్టి పొడిచేది ఏంది..? అని కేసీఆర్ నిలదీశారు. గన్‌మెన్ అప్రమత్తంగా ఉండటంతో ప్రభాకర్ రెడ్డి ప్రాణాలు బతికాయని కేసీఆర్ తెలిపారు. పాపం గన్మెన్కు కూడా దెబ్బ తగిలింది. మొత్తానికి మోసం తప్పింది.. ఆయన ప్రాణాలకు ఆపాయం లేదు. ఈ రకమైన దాడులను ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని తెలంగాణ మేధావి లోకం, పెద్దలు, రాష్ట్ర శ్రేయస్సు కోరేవారందరూ కూడా ఈ దుర్మార్గాలను, హింస రాజకీయాలను ఖండించాలని బాన్సువాడ నుంచి అప్పీల్ చేస్తున్నా. పిరికిపందలు, చేతకాని వారే ఈ పని చేస్తరు తప్ప చేతనైన మొగోడు ఎవరు కూడా ఈ పని చేయడు. తస్మాత్ జాగ్రత్తా.. అని హెచ్చరిస్తున్నానని చెప్పి కేసీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

**ఎంతో అభివృద్ధి సాధించాం: సీఎం కేసీఆర్**

జుక్కల్: ఎన్నికల్లో చాలా ఆలోచించి తెలంగాణ ప్రజలు ఓటు వేయాలని జుక్కల్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ కోరారు. ఎవరో చెప్పారని ఆగమాగం కాకుండా సొంత విచక్షణతో ఓటు వేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాకముందు పదేళ్ల కింద మన పరిస్థితి ఎలా ఉండేది? ఇవాళ మన పరిస్థితి ఎలా ఉంది? తెలంగాణలో ఒకప్పుడు నీరు, కరెంటు లేని పరిస్థితులు చూశాం. ఇప్పుడు తెలంగాణలో మినహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ 24 గంటల కరెంట్ లేదు. గతంలో రాష్ట్రం నుంచి ఎందరో వలస వెళ్లేవారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇవ్వకుండా ఆలస్యం చేసింది. నేను ఆమరణ నిరాహార దీక్షకు దిగిన తర్వాతే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చింది. తెలంగాణ వచ్చిన తర్వాత ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నాం. పదేళ్ల కాలంలో ఎంతో అభివృద్ధి సాధించాం. మహారాష్ట్ర మనకంటే పెద్ద రాష్ట్రం. ఆర్థికంగా మెరుగ్గా ఉన్న అనేక నగరాలు మహారాష్ట్రలో ఉన్నాయి. అయినప్పటికీ అక్కడ ఇప్పటికి రైతుల ఆత్మహత్యలు ఆగడం లేదు. మహారాష్ట్ర, కర్ణాటకలో పరిస్థితులు ఎలా ఉన్నాయో ప్రజలు గమనించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత హామీలు ఇస్తుందే తప్ప వాటిని అమలు చేసే విధానం లేదు. రైతుబంధు పేరుతో ప్రజల డబ్బు వృథా చేస్తున్నామని విపక్ష నేతలు అంటున్నారు. రెండు దఫాల్లో రూ.37వేల కోట్లు రుణమాఫీ చేశాం. భారాస ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చింది. ఎస్సీలను బాగు చేసేందుకే దళితబంధు తీసుకొచ్చాం. తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. ఎలాంటి వర్గ విభేదాలు లేకుండా రాష్ట్రంలో ప్రతిఒక్కరూ కలిసి ముందుకెళ్లాలి. అభివృద్ధే మన లక్ష్యం కావాలి.. మరింత ప్రగతి సాధించాలి'' అని కేసీఆర్ అన్నారు.

## గెలవడం చేతగాక కత్తులతో దాడులా..? సీఎం కేసీఆర్

మెదక్ : కాంగ్రెస్ పార్టీ దద్దమ్మలు ప్రజల చేతిలో గెలవడం చేతగాక.. దాడులకు పాల్పడుతున్నారని సీఎం కేసీఆర్ మండిపడ్డారు. మెదక్ ఎంపీ ప్రభాకర్ రెడ్డిపై కత్తులతో దాడి చేశారని ధ్వజమెత్తారు. సంగారెడ్డి జిల్లాలోని నారాయణ్ఖేడ్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ప్రభాకర్ రెడ్డి శరీరంలోకి మూడు ఇంచుల లోతులో కత్తి దిగింది అని కేసీఆర్ తెలిపారు. దేవుని దయ వల్ల ఆయన ప్రాణానికి అపాయం లేదు. మన కార్యకర్తలు రక్తం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. మనసు బాగా లేకున్నా.. కనీసం కనబడి నమస్కారం పెట్టి పోదామని చెప్పి ఇంత దూరం వచ్చాను. హైదరాబాద్ వెళ్లి ప్రభాకర్ రెడ్డి పరామర్శించాలి. అన్యత భావించొద్దు.. ఎన్నికల అనంతరం మీకు కావాల్సినవన్నీ మంజూరు చేయిస్తాను. ఈ చేతగాని కాంగ్రెస్ దద్దమ్మలు.. ఇదే హింస అనుకుంటే.. మాకు తిక్కరేగితే ఏం జరుగుతదో ఊహించుకోవాలి. హింసకు తెగబడుతున్నారు. ఈ హింసను ఖండిస్తున్నాను. అభ్యర్థుల మీద కత్తి పోట్లు ఏంటి.. మొండి కత్తో.. లండికత్తో మనకు దొరకదా..? అదే పని మనం చేయాలనుకుంటే చేయలేమా..? పది సంవత్సరాల నుంచి మీరు చూస్తున్నారు.. న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా ప్రజలకు పనులు చేశాం. పేదలను, అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్నాం. తొమ్మిదేండ్ల నుంచి ఒక్క కర్ఫ్యూ లేదు. కరువు లేదు.. బ్రహ్మాండంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతా ఉంటే కండ్లలో నిప్పులు పోసుకుని, మన మీద దాడులు చేస్తున్నారు. ఇటువంటి దాడులను తిప్పికొట్టాలంటే మనం ఓటు ద్వారానే బుద్ధి చెప్పాలి.. కండ్లు తెరిపించాలి అని ప్రజలకు కేసీఆర్ పిలుపునిచ్చారు. నారాయణఖేడ్ చరిత్రలోనే మంచి నాయకుడు ఉన్నారని కేసీఆర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మీ కోసం పరితపిస్తున్నాడు. తండాలకు రోడ్లు వేసుకున్నాం. 100 తండాలను గ్రామ పంచాయతీలు చేసుకున్నాం. పోడు భూములను పంపిణీ చేసుకున్నాం. ఈ కార్యక్రమాలు గతంలో జరగలేదు. ఇవన్నీ మంచి పనులు జరిగాయి కాబట్టి.. గతం కంటే భారీ మెజార్టీతో భూపాల్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కేసీఆర్ కోరారు.

# ఎన్నికలు జరగనున్న 5 రాష్ట్రాల్లో కాంగ్రెస్‌దే గెలుపు

**(మొదటిపేజీ తరువాయి)**

పొలాలకు సకాలంలో నీటిని విడుదల చేయకపోవడం దురదృష్టకరమన్నారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీఎం కేసీఆర్ రైతులకు క్షమాపన చెప్పాలన్నారు. సోనియాగాంధీ దయవల్లనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీ పథకాలు 100శాతం అమలు చేస్తామన్నారు. ఎన్నికలు జరగనున్న 5రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని 2024మేలో కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపడతారన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే అగడాలు, అవినీతి అక్రమాలు పరాకాష్టకు చేరాయని పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రభుత్వ ప్రైవేటు భూములను అడ్డుకోవడంతో పాటు ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు భనాయిస్తున్నారన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని అవినీతి అక్రమాలను మొత్తం బయటకి తీస్తామని హెచ్చరించారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మండలలాలో ముఖ్యప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, వార్డుమెంబర్లు, సొసైటి డైరెక్టర్లు, మార్కెట్ కమిటీచైర్మన్లు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. తాజాగా హుజూర్‌నగర్ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, గరిడేపల్లి ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ వారి అనుచరులతో కలిసి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 50వేల మెజార్టీతో గెలుస్తానని కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సుముచిత స్థానం కల్పిస్తానని ముఖ్యానాయకులు, కార్యకర్తలు కొత్తగా వచ్చిన వారిని కలుపుకుని కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సాముల శివారెడ్డి, యరగాని నాగన్న, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెక్కర వీరారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, ఎండీ. నిజాముద్దీన్, ఈడుగంటి సుబ్బారావు, దొంగరి వెంకటేశ్వర్లు, కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, ఎస్‌కే. సైదా, కౌన్సిలర్లు కస్తాల శ్రావన్‌కుమార్, కోతి సంపత్‌రెడ్డి, వేముల వరలక్ష్మీనాగరాజు, వెలిదండ సరితవీరారెడ్డి, కారెంగుల విజయవెంకటేశ్వర్లు, అమరబోయిన సతీష్, వీర్లపాటి గాయత్రిభాస్కర్, యడ్ల విజయ్, కడియాల రామకృష్ణ, పులిచింతల వెంకట్‌రెడ్డి, దుగ్గి వర్మ, మహేష్, శివరాం తదితరులు పాల్గొన్నారు.



# మాట ఇస్తున్నా తప్పేది లేదు..

నేలకొండపల్లి, అక్టోబర్ 30 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలకు గ్యారెంటీ ఇస్తున్నానని ఎమ్మెల్యేగా గెలిచిన ఏడాదిలోపే అమలు చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం నేలకొండపల్లి మండలంలోని ఆచర్లగూడెం, ఆరెగూడెం, కోనాయిగూడెం, రాజేశ్వరపురం, శంకరగిరి తండా గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలు, కోలాటం నృత్యాలు, పూలమాలలతో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు ప్రత్యేకించి మహిళలు పెద్ద ఎత్తున హాజరై ఘన స్వాగతం పలికారు. తొలుత కాంగ్రెస్ పార్టీకి ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల పోస్టర్లు ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మీకు తెలుసు గత పదేళ్లుగా నన్ను చూస్తూ వస్తున్నారు. నేను మాట ఇచ్చానంటే అది చేసి చూపిస్తా, అందుకోసం ఎక్కడిదాకా అయినా వెళ్తా! మీ సాక్షిగా చెబుతున్నా పాలేరు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న నన్ను గెలిపించండి. మీ దీవెనలతో కాంగ్రెస్ పార్టీనే రాష్ట్రంలోనూ అధికారంలోకి రాబోతుంది. అధికార పార్టీ ఎమ్మెల్యేగా నేను గెలిచిన ఏడాదిలోనే పాలేరు నియోజకవర్గానికి ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపిస్తా. ఇది పాలేరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు తన స్పష్టమైన హామీగా చెబుతున్నానన్నారు. అందులో ప్రధానంగా పరిపాలన మౌలిక సదుపాయాల్లో భాగంగా ఆర్సీసీ వాల్ నిర్మాణం ద్వారా మున్నేరు వరదలకు శాశ్వత పరిష్కారం చూపుతానన్నారు. రూరల్ మండలంలో లేఔట్ల క్రమబద్ధీకరణ, పాలేరులో కొత్త బస్ టెర్మినల్, బచ్చోడు, బీరోలు, బంగ్లా రూట్ వంటి బస్ సర్వీసులు పునరుద్ధరణ చేస్తానన్నారు. ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూలు ఏర్పాటు, ఇంటర్, డిగ్రీ పాస్ అయిన అర్హులైన యువతకు ప్రతి ఏటా జాబ్ మేళ, మత్స్య పరిశోధన కేంద్రంకు కావాల్సిన శిక్షణ గదులు, ఆడిటోరియం నిర్మాణం, ప్రతి మండలంలో యువత కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపరేషన్కు స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తానన్నారు. అధ్వాన్యంగా ఉన్న ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రులను 50 పడకల ఆసుపత్రులుగా మార్పు చేయిస్తా. తండాలకు కూసుమంచి, తిరుమలాయపాలెం మండల కేంద్రాలుగా డెడికేటెడ్ అంబులెన్సు సర్వీస్ ఏర్పాటు చేయిస్తానన్నారు. సీతారామ ప్రాజెక్టు, కెనాల్ పనులు పూర్తి చేసి తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాలల్లో ఆయకట్టు విస్తరణ, పూర్తిస్థాయిలో మద్దులపల్లి మార్కెట్ యార్డ్ అభివృద్ధి, పాలేరు చేపల ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ స్థాపన చేస్తానని మాట ఇస్తున్నా అన్నారు. మండలంలో కేవలం శంకుస్థాపనతో నిలిచిపోయిన ఎస్సీ ఎస్టి బిసి కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేయిస్తానన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసి పేదలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించుకునేందుకు కృషి చేస్తానన్నారు. పాలేరు చెరువుతోపాటు, బౌద్ధ స్థూపం, తీర్థాల వంటి ప్రసిద్ధి క్షేత్రాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. మీ శీనన్న మాట ఇస్తున్నాడు తప్పేది లేదంటూ శపథం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, నాయకులు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, నెల్లూరి భద్రయ్య, వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, వేగినాటి లక్ష్మీనరసయ్య, ఆరెకట్ల గురవయ్య, ఎనికె జానకిరామయ్య, మైసా శంకర్, చెరువు స్వర్ణ ఎంపీటీసీ రేగూరి వాసవి. కట్టెకోల సుధాకర్, సర్పంచ్ బచ్చలకూరి జ్యోతి, బచ్చలకూరి మైసయ్య, కట్టెకోల నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, కొమ్మూరి నరేష్, బచ్చలకూరి నాగరాజు, జక్రిపోతుల అంజని, ఎడవల్లి నాగరాజు, నల్లని మల్లికార్జునరావు, ఎడవల్లి సైదులు, కడియాల నరేష్, ఎస్కె కాజామియా తదితరులు పాల్గొన్నారు.

# నేడు హుజూర్‌నగర్‌కు సీఎం కేసీఆర్

హుజూర్‌నగర్, అక్టోబర్ 30 (మనంన్యూస్): 2023అంసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో నేడు నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాధ సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజర్ కానున్నారు. ఆశీర్వాధ సభ ఏర్పాట్లు జనసమికరణ, సభ విజయవంతం కావడానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సోమవారం బీఆర్ఎస్ ముఖ్యనాయకులకు, కార్యకర్తలకు దిశనిర్ధేశం చేశారు. సీఎం కేసీఆర్ ప్రసంగించనున్న సభ, హెలిప్యాడ్ స్థలాలలను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. 2019 ఉప ఎన్నికల్లో గెలిచి హుజూర్‌నగర్ నియోజకవర్గానికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చానని 4వేల కోట్ల రూపాయలతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిగజారుడు రాజకీయాలు మానుకోవాలన్నారు. హుజూర్‌నగర్‌లో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ఓటమి భయంతోనే ఉత్తమ్ అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఆశీర్వాధ సభకు నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, బెల్లంకొండ అమర్, దొడ్డా నర్సింహరావు, నర్సింగ్ వెంకటేశ్వర్లు, దొంగరి మంగమ్మవీరా రెడ్డి, గుండ్లపల్లి బ్రహ్మారెడ్డి, పచ్చిపాల ఉపేందర్, అట్లూరి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వీధి పోరాటాలు వద్దు..

గువాహటి, అక్టోబర్ 30 : న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నమైనప్పుడు ప్రజలు దేశ న్యాయవ్యవస్థను నమ్ముకోవాలని ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ సూచించారు. వీధి పోరాటాలకు దిగకుండా న్యాయం కోసం కోర్టులను ఆశ్రయించాలని ఆయన అన్నారు. అస్సాం రాష్ట్రం గువాహటిలోని కాటన్ యూనివర్సిటీలో ఆయన మాట్లాడుతూ.. దేశ పాలనా యంత్రాంగాన్ని శానిటైజ్ చేసి, పవర్ బ్రోకర్లను లేకుండా చేశామని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ లేదా దర్యాప్తు సంస్థల నుంచి సమన్లు అందిన వెంటనే కొందరు వీధుల్లోకి వస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. 'మనకు పటిష్టమైన న్యాయవ్యవస్థ ఉంది. మనం దాన్ని ఎందుకు వినియోగించుకోకూడదు. మన కోర్టులు చాలా అద్భుతంగా పనిచేస్తున్నాయని' చెప్పారు. గతంలో చట్టం అందరికీ ఒకేలా వర్తించదు అనుకునే వారిని తాను చూశానని చెప్పారు. దళారీలు చెప్పినట్లే జరుగుతుందని, అవినీతి రాజ్యమేలుతోందని సాధారణ ప్రజలు అనుకునే వారన్నారు. ఆ రోజులు పోయాయని, ప్రస్తుతం పాలనా వ్యవస్థ నుంచి అవినీతి పూర్తిగా తొలగిపోయిందని ఉప రాష్ట్రపతి అన్నారు. ఒకానొక సమయంలో పాలనా వ్యవస్థలో మధ్యవర్తుల జోక్యంతో అవినీతి ఎక్కువగా ఉండేదని గుర్తు చేశారు. ఆ వ్యవస్థను పూర్తిగా శుద్ధి చేసి, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చేయడంతో ప్రజలు సమర్థవంతమైన పాలనా ఫలితాలు అందుకుంటున్నారని చెప్పారు. మారిన పాలనా పరిస్థితుల కారణంగా సామాన్య ప్రజలు, విద్యార్థులు ఎక్కువగా ప్రయోజనం పొందుతున్నారని ఉప రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. యువత ముందుకొచ్చి అన్ని రంగాల్లో దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. 'భారత్' గొంతుక ప్రపంచవ్యాప్తంగా అగ్రస్థానంలో వినిపిస్తోంది. ఇది కొందరికి నచ్చడం లేదు. అందుకే భారత్ వ్యతిరేక కథనాలను రూపొందిస్తున్నారు. వాటిని తొలగించాల్సిన కర్తవ్యం మనదే' అని ఉప రాష్ట్రపతి పిలుపునిచ్చారు.

## గెలుపు మనదే

**(మొదటిపేజీ తరువాయి)**

విసిగిపోయారని, ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో కాషాయజెండా రెపరెపలు ఖాయమని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ వ్యాఖ్యానించారు. సోమవారం కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలో అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వాపును చూసి బలుపు అనుకుంటోందన్నారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలంతా బీజేపీ పక్షానే ఉన్నారని, భారీ మెజార్టీతో గెలుపు సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి ప్రతి కార్యకర్తల ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలవాలని కోరారు. పోలింగ్ బూత్‌ల వారీగా బాధ్యతలు తీసుకోవడంతోపాటు పోలింగ్ సమయం నాటికి ప్రతి ఇంటికీ పది సార్లు వెళ్లి ఓటర్లను అభ్యర్థించాలని సూచించారు.

## కాంగ్రెస్‌తో దోస్తీ..

హైదరాబాద్, అక్టోబర్ 30 (మనం న్యూస్): వచ్చే ఎన్నికల్లో పోటీకి తెలంగాణ జనసమితి (టిజేఎస్) దూరంగా ఉండనుంది. ఈ మేరకు ఆ పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాలని ఆయన నిర్ణయం తీసుకున్నారు. నాంపల్లిలోని టిజేఎస్ కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మాణిక్రావు ఠాక్రే తదితరులు కోదండరాంను కలిసి మద్దతు కోరారు. ఈ నేపథ్యంలో కోదండరామ్ తన నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తరపున కోదండరామ్ మద్దతు కోరామన్నారు. కేసీఆర్ నుంచి తెలంగాణ విముక్తికి కలిసి పనిచేయాలని ఆయ నకు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. కాంగ్రెస్-టీజేఎస్ సమన్వయ కమిటీ ఏర్పాటు చేసుకుని ముందుకు వెళ్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక టీజేఎస్‌ను ప్రభుత్వంలో భాగస్వామ్యం చేస్తామని హామీ ఇచ్చారు. తమ ఫోన్లు హ్యాక్ చేస్తున్నారని రేవంత్ అన్నారు. కాంగ్రెస్‌కు సహకరించకుండా తమ బంధువులు, మిత్రులను మంత్రి కేటీఆర్ బెదిరిస్తున్నారని ఆరోపించారు. కోదండరామ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తో కలిసి పనిచేసేందుకు అంగీకారం తెలిపామన్నారు. నవతెలంగాణ నిర్మాణ ప్రాతిపదికన మద్దతు తెలిపామని చెప్పారు. ఇరుపార్టీలతో సమన్వయ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తెజస తరపున ఆరు అంశాలను కాంగ్రెస్ పార్టీ ముందు పెట్టామని చెప్పారు. నాణ్యమైన విద్య, వైద్యం, రైతుల భూముల రక్షణ, ప్రజాస్వామ్య పాలన, ఉద్య మకారుల సంక్షేమ కోసం బోర్డు ఏర్పాటు, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు అండగా ఉండాలని కోరామన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరికలు



వీణవంక, అక్టోబర్ 30, (మనం న్యూస్): మండలంలోని నర్సింహులపల్లి గ్రామానికి చెందిన 30మంది బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఒడితల ప్రణవ్ ఆధ్వర్యంలో చేరగా వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాన్య ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మమద్ సాహెబ్‌హుస్సేన్, చదువు జైపాల్‌రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, జున్నూతుల మధుకర్‌రెడ్డి, ఎండి.రజాక్, రాచపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాతలు ప్రాణదాతలతో సమానం

- పోలీస్ కమాండెంట్ యస్.శ్రీనివాస రావు



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30, (మనం న్యూస్): అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా స్థానిక సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి అనుసంధానంతో సోమవారం రోజున రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని పోలీస్ బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా కమాండెంట్ శ్రీనివాస మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ ఈ రక్తదాన శిబిరాన్ని స్థానిక సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేశామని తెలిపారు. రక్తదాతలు ప్రాణదాతలతో సమానమని అన్నారు.స్వచ్ఛందంగా రక్తదానం చేసిన అధికారులు, సిబ్బందిలను అభినందించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ ఎ.జయప్రకాష్ నారాయణ, సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ, ఎండి. డిసిహెచ్ ప్రొఫెసర్ అండ్ హెచ్.ఓ.డి పాథాలజీ విభాగం, ఆస్పత్రి వైద్య సిబ్బంది, బెటాలియన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## బీఎస్పీ మేనిఫెస్టోలో నిరుద్యోగులకు ఐదేళ్లలో పది లక్షల ఉద్యోగాలు

- మహిళలకు ఐదు లక్షల ఉద్యోగాలు
- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష



పెద్దపల్లి, అక్టోబర్ 30, (మనం ప్రతినిధి): పెద్దపల్లి పట్టణంలోని 9వ వార్డులో సోమవారం మన ఊరు మన ఉష కార్యక్రమంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి దాసరి ఉష హాజరై ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి ఏనుగు గుర్తుకు ఓటువేసి బీఎస్పీని గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు చేస్తున్న దోపిడీని ప్రజలకు వివరిస్తూ బీఎస్పీ అధికారంలోకి వస్తే అందించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలిపారు. తెలంగాణ నిరుద్యోగుల కోసం బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రవేశపెట్టిన బీఎస్పీ మేనిఫెస్టోలో నిరుద్యో గులకు, యువతకు గత ప్రభు త్వాలు మునుపెన్నడు చేయలేని విధంగా బహుజన యువ భోరోసాను ప్రవేశపెట్టారని తెలిపారు. బహుజన సమా జ్ పార్టీ మేనిఫె స్టోలో బ హుజన యువ భరోసా కింద బీఎస్పీ అధికారంలోకి వస్తే ఐదేళ్లలో పదిలక్షల ఉద్యోగా లు అందులో మహిళలకు 5లక్షల ఉద్యోగాలు ఇ స్తామని తెలిపారు. ప్రభుత్వ కాం ట్రాక్టులలో యువ సంఘాలకు 25శాతం, కొత్త వ్యాపారుల స్టాటప్‌లకు వడ్డీలేని రుణాలు, ప్రతి ఏటా టిఎ స్పిఎస్సి బాజ్ క్యాలెండర్, మండ లానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్, డాటా సైన్స్ కోడింగ్ శిక్షణతో పాటు మం డలం లో వందమందికి పైగా విద్యార్థులకు విదేశీ విద్య, షాడో మం త్రులు గా విద్యార్థి నాయకులకు అవకాశం ఇస్తామని తెలిపారు. అలాగే ఉద్యో గ అవకాశ హక్కు చట్టం అమలు చేస్తామన్నారు. బీఎస్పీ భారీ మోజార్టీతో గెలిపించాలని దాసరి ఉష కోరారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ అసెం బ్లీ కోశాధికారి ఎండి రియాజ్, పట్ట ణాధ్యక్షులు రమిళ్ల శారద, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్, బీఎస్పీ నాయకులు బొంకూరి సురేం దర్, సన్నీ, పట్టణ నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఎస్సారెస్పీ లస్కర్ తిరుపతి మృతి

శంకరపట్నం, అక్టోబర్ 30, (మనం న్యూస్): శంకరప ట్నం మండలం మొలంగూర్ వీఆర్ఏగా విధులు నిర్వహించి, ప్రస్తుతం ఎస్సారెస్పీ శాఖలో లష్కర్‌గా పని చేస్తోన్న దాసరి తిరుపతి గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. ఆదివారం ఉద్యోగం నిర్వహించుకుని, సోమవారం తెల్లవారుజామున స్వగ్రామం మొలంగూరుకు వస్తుండగా గ్రామ శివారులో ద్విచ క్ర వాహనంపై ఉన్న తిరుపతి ద్విచక్ర వాహనం రోడ్డుపై కింద పడడంతో ఇరుగుపొరుగు వారు గమనించి కుటుంబ సభ్యుల కు సమాచారం అందించారు. అప్పటికే తిరుపతి గుండెపోటుకు గురై మృతి చెందినట్లు గ్రామస్తులు, 108 వాహన సిబ్బంది తెలిపారు.

# బిజెపి హత్య రాజకీయాలు చేస్తుంది

- ప్రభాకర్ రెడ్డి పై జరిగిన హత్యాయత్నాన్ని ఖండిస్తున్నాం
- తెలంగాణలో హత్య రాజకీయాలు కుదరవు



హుజురాబాద్, అక్టోబర్ 30, (మనం న్యూస్ ): తెలంగాణలో బిజెపి హత్యా రాజకీయాలు చేస్తుందని హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మెదక్ పార్లమెంట్ సభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని ఎమ్మెల్సీ, హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. సోమవారం హుజురాబాద్‌లోని బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు అత్యంత సన్నిహితుడైన రాజు అనే వ్యక్తి ప్రభాకర్ రెడ్డి పై హత్యాయత్నానికి ప్రయత్నించాడని, వెంటనే అతని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో హత్య రాజకీయాలను ప్రజలు సహించరని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బిజెపికి ఓటు ద్వారా తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. బిజెపి హత్యా రాజకీయాలతో కొత్త సంస్కృతిని మొదలుపెట్టిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హత్య రాజకీయాలు తెలంగాణలో ప్రజలు సహించరని అన్నారు. హత్య రాజకీయలకు ఇదేమి రాయలసీమ కాదంటూ ఘాటుగా స్పందించారు. గతంలో ఇక్కడి ప్రస్తుత ఎమ్మెల్యే ఈటల కూడా కొంతమందిని హత్య చేయించారని అన్నారు. బాలరాజు అనే వ్యక్తిని హత్య చేయించింది కూడా ఈటలనే అన్నారు. ప్రవీణ్ అనే యువకుడ్ని కూడా పోలీస్ స్టేషన్లో థర్డ్ డిగ్రీ ప్రయోగించేలా చేసి ఆయన చావుకు కారణమయ్యాడని అన్నారు. గతంలో ఎన్నికల సమయంలో మర్రిపెల్లె గూడెంలో నాపై కూడా హత్యయత్నం చేయించారని అన్నారు. ప్రభాకర్ రెడ్డి పై హత్యాయత్నానికి పాల్పడిన వారు ఎంత వారైనా సరే ఉపేక్షించవద్దని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

**రేపటి ప్రచార ప్రారంభానికి నాయకులు ,కార్యకర్తలు భారీగా తరలి రావాలి**

రానున్న అసెంబ్లీ ఎన్నికలు కోసం ప్రచారాన్ని మరింత ఉధృతం చేయాలని ఉద్దేశంతో నవంబర్ 1 బుధవారం నుంచి పెద్ద ఎత్తున ప్రచారం మొదలుపెట్టనున్నట్టు నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం 7 గంటలకు హుజురాబాద్ ప్రధాన చౌరస్తా వద్దకు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు హాజరై మద్దతు ప్రకటించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ తరఫున నాయకులు ప్రతి ఒక్కరూ పార్టీకి నిబద్ధులై ఉండాలని ఆయన అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త తమ బాధ్యతను భుజాన వేసుకొని పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ప్రవేశపెట్టిన నూతన మేనిఫెస్టోను నియోజకవర్గంలోని ప్రజలందరికీ అర్థమయ్యేలా వివరించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ రాష్ట్ర నాయకులుసురేందర్ రెడ్డి, రవీందర్ రావు, తిరుపతి రెడ్డి, సందమల్ల బాబు పాల్గొన్నారు.

## ఓసిపి-1 ఉపరితల గనిలో 54వ భద్రతా పక్షోత్సవాలు



రామగిరి, అక్టోబర్ 30, మనం న్యూస్ : సింగరేణి సంస్థ వ్యాప్తంగా అక్టోబర్ 26 నుండి నవంబర్ 07 వరకు నిర్వహిస్తున్న 54వ వార్షిక భద్రత పక్షోత్సవాలను పురస్కరించుకొని రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-1 ఉపరితల గనిని జిఎం ఎస్టేట్స్ ఎం.సురేష్ కన్వీనర్‌గా ఉన్న తనిఖీ బృందం సోమవారం సందర్శించారు. కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ముందుగా ఆర్జీ-3 జిఎం ఎన్.సుధాకరరావు,జీఎం సేఫ్టీ రామగుండం రీజియన్ ఎస్.సాంబయ్యతో పాటు ఇతర అధికారులు కమిటీ సభ్యులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం రక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్(జిఎం ఎస్టేట్స్) ఎం.సురేష్ మాట్లాడుతూ ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన ఓసీపీ-1 ఉపరితల గని ఉత్పత్తి,ఉత్పాదకత రికార్డులను సృష్టించినదని, భద్రతలో కూడా ఎన్నో బహుమతులు పొందింది, ఇతర గనులకు ఆదర్శంగా నిలిచింది అన్నారు. భవిష్యత్తులో కూడా భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని అన్నారు. అలాగే 53వ వార్షిక భద్రత పక్షోత్సవాల సందర్భంగా ఓసీపీ-1 సాధించిన బహుమతులను అధికారులకు అందజేసి అభినందనలు తెలియజేశారు. 54వ వార్షిక భద్రత పక్షోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన ట్రేడ్ టెస్ట్‌లలో విజేతలుగా నిలిచిన ఉద్యోగులకు బహుమతి ప్రధానం చేశారు. అదనంతరం భద్రత అవగాహన కోసం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మార్పు అనే లఘు నాటిక తనిఖీ బృందాన్ని,ఉద్యోగులను ఎంతగానో ఆకట్టుకుందని అన్నారు. తనిఖీలో భాగంగా తనిఖీ బృందం క్వారీలోని హాల్ రోడ్లు, పనిస్థలాలు, వివిధ విభాగాల్లో చేపడుతున్న భద్రతా చర్యలను పరిశీలించి, గనికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు డిజిఎం మార్కెటింగ్ టి.శ్రీనివాస్, ఎస్ ఈఈ అండ్ ఎం వి.కేశగాని, డీజీఎం సర్వే బి.దేశాయ్, డిప్యూటీ మేనేజర్ ఎన్విరాన్మెంట్ ఎం.సునీల్‌కుమార్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు రాకేష్ శర్మ, ఎం.రాజ్‌కుమార్, ఏ.ఉదయభానులతో పాటు ఏరియా ఇంజనీర్ పి.ఎలీషా, ప్రాజక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ, ఎస్ఓటు జిఎం జి.రఘుపతి, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్,మేనేజర్ ఉదయ్ హరిజన్‌లతో పాటు ఇతర అధికారులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు సేఫ్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఏఎల్‌పి గనిలో 54వ భద్రత పక్షోత్సవాలు



రామగిరి, అక్టోబర్ 30, మనం న్యూస్ : సింగరేణి సంస్థ వ్యాప్తంగా అక్టోబర్ 26 నుండి నవంబర్ 7 వరకు నిర్వహిస్తున్న 54 వ వార్షిక పక్షోత్సవాలను పురస్కరించుకొని అడ్రియాల లాంగ్వాల్ గనిని ఏజీఎం డి.లలిత్ కుమార్ కన్వీనర్‌గా ఉన్న తనిఖీ బృందం సోమవారం సందర్శించారు. కమిటీతో పాటు సేఫ్టీ జనరల్ మేనేజర్ కార్పొరేట్‌కే.గురవయ్య సందర్శించారు. సేఫ్టీ జనరల్ మేనేజర్ పాటు,కన్వీనర్,తనిఖీ బృందానికి ఏపీఏ జిఎం కె.వెంకటేశ్వర్లు ఇతర అధికారులు,ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. గని ఆవరణలో హెల్మెట్ ధరించుటపై అవగాహన కల్పించడం కోసం ద్విచక్ర వాహనాలతో ర్యాలీని నిర్వహించారు. అనంతరం పిపిటి ప్రెజెంటేషన్ ద్వారా గనిలో ఉత్పత్తి జరుగుతున్న ప్రదేశాలను మరియు ఇతర విషయాలను వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కన్వీనర్ మాట్లాడుతూ అడ్రియాల లాంగ్వాల్ గని సింగరేణి సంస్థలో ఉన్న భూగర్భ గనుల్లోకెల్లా అత్యుత్తమ సాంకేతికత కలిగిన అని,అందరూ కూడా భద్రతతో విధులు నిర్వహించాలని,ముఖ్యంగా భూగర్భ గనుల్లో వి. దులు నిర్వహిస్తున్న ఉద్యోగులు భద్రతపై ఏ మాత్రం అశ్రద్ధ గా ఉండకూడదని భద్రతతో ఉత్పత్తి లక్షా్యలను సాధించుకోవాలని,అందరము కలిసి కట్టుగా పనిచేసే సింగరేణి సంస్థను జీరో ఆక్సిడెంట్‌గా నిలపాలని అన్నారు. అనంతరం 53వ భద్రతా వార్షిక పక్షోత్సవాల్లో సాధించిన బహుమతులను అందజేసి అభినందించారు. ఈ వార్షిక భద్రత పక్షోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన ట్రేడ్ టెస్టులలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. భద్రత అవగాహన కోసం నిర్వహించిన సాంస్కృతిక క్యాక్రమాలు తనిఖీ బృందాన్ని, ఉద్యోగులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తదనంతరం భూగర్భ గనిలోకి వెళ్లి పనిస్థలాలలో చేపడుతున్న భద్రతా చర్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏజీఎం మార్కెటింగ్ బి.శ్రీనివాసరావు, ఎస్ఈ ఎం.రామకృష్ణ, డిజిఎం సర్వే ఎస్.సదానందం, జెఎస్ఓ అబ్దుల్ నబీ, అడిషనల్ మేనేజర్ కె.అమర్నాథ్ రెడ్డి, ఎస్ఓఎం బి.కృష్ణ ప్రసాద్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు వై.శ్రీనివాస్, బి.సురేష్, జి.పృద్వీలతో పాటు అధికారులు ఏరియా ఇంజనీర్ సీతారామం, ప్రాజెక్టు అధికారి కే.నాగేశ్వరరావు,ప్రాజెక్టు ఇంజనీర్ టి.రఘురాం, ఎస్ఓ ఎంలు కే.జనార్ధన్, ఎం.తిరుపతిలతో పాటు సేఫ్టీ కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశీస్సులతో మంథనిలో విజయం బిజెపిదే

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి



మంథని, అక్టోబర్ 31, మనం న్యూస్ : మంథని మండలం కన్నాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే రాం రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునీల్‌రెడ్డి సోమవారం ఎన్నికల ప్రచార రథానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు మంథని, ఖామన్‌పూర్ మండలాల మహిళ మోర్చా అధ్యక్షురాలు బొసెల్లి మౌనిక,అలుగు కృష్ణవేణి జెండాను ఊపి ప్రచార రథం ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీల్‌రెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వరస్వామి ఆశీర్వాదంతో, ప్రజల ఆశీస్సులతో మంథనిలో బిజెపి పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. అసమర్థ కాంగ్రెస్, అవినీతి బిఆర్ఎస్ పార్టీలకు ఇంకా మంథనిలో మనుగడలేదని, నవంబర్ 30 తారీకు రోజున కమలం పువ్వు గుర్తుకు ప్రజలు ఓటు వేసి బిజెపిని గెలిపించి, చరిత్ర సృష్టిస్తారని ఆయన అన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా భారతీయ జనతాపార్టీ మంథని ప్రాంతంలో ఒక బలమైన శక్తి ఆవిర్భారిస్తుందని గత పాలకులను చూసి ప్రజలు విరక్తిచెంది ఒక కొత్త నాయకునికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, కొండపాక సత్యప్రకాష్, జి, అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్‌రావు, కోకన్వీనర్ నాంపల్లి రమేష్,జిల్లా అధికార ప్రతినిధి పోతారవేణి క్రాంతికుమార్, మండలల అధ్యక్షులు, వరబోయిన రాజేందర్, పెయ్యాల కుమార్, జంగపల్లి అజయ్, బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జ్ చిలువేరి సతీష్, ఇంచార్జ్లు మచ్చగిరి రాము, ఎడ్ల సదశివ, తోట మధుకర్, సబ్బాని సంతోష్, సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవా రత్న‘ అవార్డు అందుకున్న జెడ్పీటిసి సభ్యులు గీకుడు రవీందర్

చిగురుమామిడి, సెప్టెంబర్ 30, మనం న్యూస్: 2023జా తీయ స్థాయిలో బహుజ న సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో సే వా రత్న జాతీయ అవార్డ్‌ను చిగురుమామిడి జెడ్పీటీసీ సభ్యు లు, రాష్ట్ర బీసీ సంక్షే మ సంఘం ఉపాధ్యక్షులు గీకురు రవీంద ర్‌కు ప్రదానం చేశారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైద్రా బాద్‌లో నిర్వహించిన జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్య క్రమములో బహుజన సాహిత్య అకాడె మీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా ఈ అవార్డ్ అందుకున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లో ఉత్తమ సే వలందించిన పలువురు వ్యక్తులను ఎంపిక చేసి ఆవార్డులని అందిస్తారు. దేశంలోని 27 రాష్ట్రాలలో వివిధ రంగాలలో సేవలు చేసి న దాదాపు 180 మందిని ఎంపిక చేసి వారికి పురస్కారాలను అందజేస్తారు.

గత 10 సంవత్సరాల నుండి అక్షర ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ సంస్థ ద్వారా విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, క్రీడ దుస్తుల పంపిణీ, ఉచిత అల్పాహార ఏర్పాటుతో పాటు మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేయడమైనది. విద్యార్థుల మానసిక ఉల్లాసానికి సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాస రచన పోటీలు, మహిళా దినోత్సవాలు తదితర కార్యక్రమాలు చేపట్టారు. పలు రకాల సామాజిక చైతన్య కార్యక్రమాల నిర్వహణను గుర్తించి జాతీయ సేవా రత్న అవార్డును అందజేయనైనది. ఈ పురస్కారం అందుకున్న సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

## కాంగ్రెస్‌ను పిల్లల నుండి పెద్దల వరకు చీదరించుకుంటున్నారు

- మరో మారు మోసం చేయడానికి వచ్చారు
- నమ్మితే అయిదేళ్ళు గోస పడుతాం



రామగిరి, అక్టోబర్ 30, మనం న్యూస్ : కాంగ్రెస్ పార్టీని చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకు చీదరించుకునే పరిస్థితి వచ్చిందని రాగిరి మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు మ్యాదరవేన కుమార్‌యాదవ్,టీబీజీకేఎస్ యూనియన్ ఉపాధ్యక్షులు గౌతమ్ శంకరయ్య ఆరోపించారు. సెంటినరీకాలనీ టీబీజీకేఎస్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. మంథనిలో బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకర్ గెలుస్తున్నడాని సర్వేలు చెబుతూ ఉండడంతో, కాంగ్రెస్ నాయకులు మొఖాలు వెలవెల బోతున్నాయన్నారు. ఐదేళ్లకోకసారి ఎన్నికలు రాగానే దుష్ప్రచారంతో చెలరేగి పోతున్నారని,తదనంతరం మోసం చేసే ప్రక్రియను తెరలేపడంలో కాంగ్రెస్ నాయకులు దిట్ట అని వారు ఆరోపించారు. కర్ణాటక నుంచి వచ్చిన డబ్బుల మూటలతో నాయకులను కొంటున్నారని, దీనిని ప్రజలు గ్రహిస్తున్నారని అన్నారు. పుట్ట మధుకర్‌పై దుష్ప్రచారం చేయ్యడమే కాంగ్రెస్ పార్టీ నైజమన్నారు. శ్రీధర్‌బాబుపై గంజాయి కేసు నిజమా..! కాదా..! అని వారు ఆరోపించారు. ప్రజలను నిరంతరం మభ్య పెడుతూ బ్రతికే వి ధానంకు కాంగ్రెస్ నాయకులు అలవాటు పడ్డారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పాత, కొత్త సంక్షేమ పథకాలపై ప్రజలకు నమ్మకం ఉందని, ఇదే గెలుపుకు తోడ్పడ తాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని వాడుకొని బయటకు వెళ్లి న నాయకుల భరతం ప్రజలే పడతారని వారు అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు దేవ శ్రీనివాస్, అల్లం తి రుపతి, ఉపసర్పంచ్ దామెరా శ్రీనివాస్, గాజుల ప్రసాద్, మండల యూత్ అధ్యక్షులు కొండవేని సుధాకర్, అసం తిరుప తి, జా పతి శేఖర్, టిబిజికేఎస్ నాయకులు వేముల రవిశంకర్, దాసరి మల్లేష్, ఉప్పు వెంకటేశ్వర్లు, జోగినపల్లి శ్రీకాంత్‌రావు, పెద్దిసమ్మయ్య, చిప్ప సురేష్, చిట్యాల యాకుబ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడి పయనమెటు?



మెట్ పల్లి, అక్టోబర్ 30, (మనం న్యూస్): పట్టణానికి చెందిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ కుతుబుద్దీన్ పాషా పయనం మొదట నుండి కాంగ్రెస్ పార్టీలో చురుకుగా కార్యకలాపాలు చేసేవా రు అది గమనించిన కాంగ్రెస్ పెద్దలు మె ట్ పల్లి పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు. ఆయన అధ్యక్షుడిగా ఉండగా పలువురిని పార్టీ లో చేర్పించారు. సుమారు రెండు సంవత్సరాల పైబడి నుం డి కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు కావడంతో టిపిసిసి డెలిగేట్ మెంబర్ సుజిత్ రావు శిష్యుడిగా పేరుగాంచాజుజీ. కాగా ఎ మ్మెల్యే ఎన్నికల్లో భాగంగా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ జువ్వాడి నర్సింగారావుకు రావడంతో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సందిగ్ధంలో పడ్డాడు కాగా ఆయన అనుచరులు ఎ మ్మెల్యే ఎన్నికలలో మన పయనంఎటు అని ఆయనను ఇ బ్బంది పెడుతున్నట్లు విశ్వాస నియ సమాచారం.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను పరామర్శించిన రాజ్ ఠాకూర్



గోదావరిఖని, అక్టోబర్ 30, (మనం న్యూస్): స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లను సోమవారం రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వార్డులో నున్న రోగులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాము కాటుకు గురై చికిత్స పొందుతున్న గుమ్మల నరేందర్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సజావుగా అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

- పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి
- జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్





పెద్దపల్లి, అక్టోబర్ 30, (మనం ప్రతినిధి): రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను సజావుగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. సోమవారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నండి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమీషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ, డి.సి.పి.ఎం. చేతన, రిటర్నింగ్ అధికారులతో కలిసి వీడియో సమావేశంలో పాల్గొన్నారు. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన పాటించాలని అన్నారు. ఎన్నికలలో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందంచాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ చేపట్టాలని, అభ్యర్థులు అధికంగా ఉంటే సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేయుటకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలని, ఈవిఎం యంత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలలో అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ఈవీఎం యంత్రాలు తరలించే అధికారులకు అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ప్రత్యేక వసతులు కల్పించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తప్పకుండా అమలు చేయాలని, సి విజల్ యాప్‌ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్లాలని అన్నారు. మీడియా సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఎన్నికల రికార్డులకు సంబంధించి ప్రతి అంశం భద్రపర్చాలని అన్నారు. రాజకీయ పార్టీలకు అభ్యర్థులకు అవసరమయ్యే వివిధ రకాల అనుమతులను ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ ప్రాతిపదికన నిష్పక్షపాతంగా అందించాలని అన్నారు. ఎన్నికల తనిఖీలలో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుంటా పాటించాలని, జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ ప్రతిరోజు వచ్చే అప్పీల్‌పై చర్చించి నిర్ణయం తీసుకోవాలని, 10లక్షల కంటే అధికంగా నగదు జప్తు చేసిన సమయంలో ఐటి అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. నవంబర్ 3నుంచి ఎన్నికల పరిశీలకుల క్షేత్రస్థాయి పర్యటన ఉంటుందని సన్నద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఈవీడియో సమావేశంలో రిటర్నింగ్ అధికారులు జే.అరుణ శ్రీ, మధుమోహన్, హనుమా నాయక్, ఏసిపీలు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన సిడిపి బృందం



జమ్మికుంట, అక్టోబర్ 30, (మనం న్యూస్): సర్కారు బడుల ఉపాధ్యాయులు వృత్తిపరమైన అభ్యున్నతి సాధించడంపై ,తద్వారా చదువుల్లో విద్యార్థుల అభ్యసన కనీస సామర్థ్యాలు ప్రగతిని పరిశీలించేందుకు కరీంనగర్ డైట్ నుండి సిడిపి బృందం సోమవారం జమ్మికుంట మండలంలోని ఉన్నత పాఠశాల బాలురు, బాలికల పాఠశాలలను సోమవారం సందర్శించారు. అలాగే తొలిమెట్టులో భాగంగా బాలికల ప్రాథమిక పాఠశాల, అంబేడ్కర్ కాలనీ పాఠశాలలను సందర్శించడం జరిగిందని విద్యాధికారి విడపు శ్రీనివాస్ తెలిపారు. పాఠశాలలోని బేస్ లైన్ టెస్ట్ పేపర్స్ ను పరిశీలించడం, సమ్మేటివ్ అసెస్మెంట్ పేపర్ వాల్యుయేషన్, అలాగే ఉపాధ్యాయుల టీచింగ్ డైరీ ని ఎలా రాశారో పాఠశాలల్లోని విద్యార్థులకు ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఎలా బోధిస్తున్నారనేదాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు బి.ఓదెలు కుమార్, ఎండి.షరీఫ్‌అహమద్, సురేఖ, సరిత పాల్గొనగా, ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దామెర సుధాకర్, ఆకుల సదానందం, రాజ్ కుమార్, శకుంతల ఉపాధ్యాయులు సిఆర్పిలు సురేష్, మహేందర్ తిరుపతి, వనిత, శ్రుతకీర్తి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల సింహ గర్జన సభను విజయవంతం చేయాలి

- బిఎస్పీ మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్



సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 30, (మనం న్యూస్): వచ్చే నెల 1వ తేదీన సిరిసిల్ల పట్టణంలో నిర్వహించనున్న సిరిసిల్ల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని బిఎస్పీ మండల అధ్యక్షులు గుండు ప్రేమ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం తంగళ్లపల్లి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింహ గర్జన సభకు వేలాదిగా తరలివచ్చి బహుజనుల సత్తా చాటాలన్నారు. 75 సంవత్సరాలుగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేసి గెలిపించినప్పటికీ బతుకులు మారలేదన్నారు. బడుగు బలహీనర్గాల బతుకులు మారాలంటే బిఎస్పీ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని పేర్కొన్నారు. బహుజన రాజ్యంలోనే బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు ములిగే భాస్కర్, శ్యాగ యాదగిరి, మెరుగు రాజు, పొన్నాల నర్సింహులు, ఎడ్ల రాజు, చిట్యాల రమేష్, పొన్నాల రాజు, చిట్యాల మహేష్, ములిగే రాజు, కొమ్మిట వేణు, ఎడ్ల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడను ఘనంగా సన్మానించిన చింతల్ ఠాణ గ్రామస్తులు



వేములవాడ అర్బన్, అక్టోబర్ 30, (మనం న్యూస్) : వేములవాడ అర్బన్ మండలం చింతల్ ఠాణా ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన దాదాపు 100మంది ఎస్సి సంఘం సభ్యులు సోమవారం రోజున బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావును ఘనంగా సన్మానించి పలు విషయాలపై చర్చించారు. గ్రామంలోని కాలనీలో ఎస్సి కుల సంఘ భవనం పెండింగ్ పనులు, కొన్ని సమస్యలు ఉన్నాయని సంఘం సభ్యులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పెండింగ్ పనుల సమస్యలపై చల్మెడ లక్ష్మీనరసింహా రావు మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన వెంటనే పెండింగ్ పనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మా సంపూర్ణ మద్దతు చల్మెడ లక్ష్మీనరసింహారావుకే ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా తమ సంపూర్ణ మద్దతు వేములవాడ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావుకే ఉంటుందని చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ గౌడ సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. సోమవారం రోజున వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో ఆయనను సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి తీర్మానం చేశారు. అలాగే కోనరావుపేట మండలానికి చెందిన వడ్డెర సంఘం సభ్యులు పలువురు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరి, చల్మెడ లక్ష్మీనరసింహారావుకు హామద్దతు తెలుపుతామని హామీ ఇచ్చారు. తదనంతరం కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అంబటి చంద్ర మౌళి, ఉపాధ్యక్షుడు బొయిని శ్రీనివాస్ లు చల్మెడ సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరి, రాబోయే ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు చల్మెడ లక్ష్మీ నరసింహా రావుకే ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ అరుణ-రాఘవ రెడ్డి,సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, కోనరావుపేట మండల యువజన విభాగం అధ్యక్షుడు జీవన్ గౌడ్, ఎన్గల్ గ్రామ సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య, సర్పంచ్ రేగులపాటి ఉమా రాణి, వైస్ ఎంపీపీ రవి చందర్ రావు, సత్తయ్య, ఉప సర్పంచ్ పులి మంజుల-మనోహర్, సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు, నాయకులు బూరబాబు, ఒడ్డెర సంఘం నాయకులు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపుల అండ మరువలేనిది

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 30, (మనం న్యూస్): రాజకీయ జీవితంలో మున్నూరు కాపులు అందించిన అండదండలు మరువలేనివని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మున్నూరు కాపులు ఎక్కువగా ఉండే బూత్‌లలో మెజార్టీ రావడంతో కాంగ్రెస్ నాయకులే అవాక్కయ్యారని, 218 బూత్ నంబరులో 95శాతం ఓట్లు తనకు లభించడంతో కాంగ్రెస్ నాయకులు జీవన్‌రెడ్డి పరేషాన్ అయ్యాడన్నారు. 2018లో ఎమ్మెల్యేగా పోటీ చేయగా, నియోజకవర్గం మొత్తంలో కాపులు తన వెన్నంటి ఉండి ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. వెన్నంటి ఉన్న కాపులకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇచ్చానన్నారు. దావ వసంతను జడ్పిటిసి సభ్యులుగా గెలిపించి జడ్పీ చైర్‌పర్సన్ చేశామని, ఇలా ఎంతో మంది కాపు బిడ్డలకు తగిన విధంగా న్యాయం చేశామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు పథకంలో కాపులే ఎక్కువ శాతం లబ్ధిపొందుతున్నారన్నారు. 2014, 2018లో ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చానన్నారు. వంద పడకల మాతా శిశు ఆసుపత్రి, మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశానన్నారు. మెడికల్ కళాశాల స్థలం గురించి ఎంతో మంది రాజకీయం చేసి మోకాలడ్డే ప్రయత్నం చేశారన్నారు. ఎక్కడెక్కడి నుంచో వైద్యం కోసం వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో ఎస్సారెస్పీ భూముల్లో కళాశాలను ఏర్పాటు చేశామన్నారు. ఆగ్రోస్ స్థలంలో కాంగ్రెస్ నాయకులు మల్టీప్లెక్స్‌లు కట్టేందుకు ప్రయత్నాలు చేశారని కాని ప్రజావసరాల కోసం తాను ఈ భూముల్లో మెడికల్ కళాశాలను నిర్మించానన్నారు. నియోజకర్గంలో 40 గ్రామాల్లో రూ. 1.40కోట్లతో కమ్యూనిటీ భవనాలు మంజూరు చేశానన్నారు. నియోజకవర్గ ప్రజలే నా వారసులని, అహర్నిషలు నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడే తనకు మరో సారి అవకాశం ఇవ్వాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు, 24 గంటల నిరంతర విద్యుత్ వంటి పథకాలతో మున్నూరు కాపులే ఎక్కువగా లబ్ధి పొందుతున్నారని జడ్పీ చేర్పర్సన్ దావ వసంత అన్నారు. తెలంగాణ రాక పూర్వం సాగు నీరు లేక, కరంటు రాక పంట భూములన్నీ పడావులుగా మారాయని, కాపుల ఇండ్లకు పిల్లనిచ్చేందుకు వెనుకాడేవారని, కాని 2014 తర్వాత సీన్ మొత్తం మారిందన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో భారీ నీటి ప్రాజెక్టులు నిర్మించి, చెరువులు తవ్వించడంతో చెరువులు, బావుల్లో నీరు పుష్కలంగా చేరిందని, వ్యవసాయానికి నిరంతరంగా 24గంటల విద్యుత్ సరఫరా చేస్తుండటం, పంట సాయం కింద ఎకరాకు రూ. 10 వేలు ఇస్తుండటంతో నేడు ప్రతీ ఎకరా పచ్చని పంట పొలాలతో కళకళలాడుతుందన్నారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తామని తీర్మాణం జిల్లా కేంద్రంలో సమావేశాన్ని నిర్వహించిన మున్నూరు కాపులు అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి డా. సంజయ్కుమార్కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని తీర్మాణం చేశారు.

## కాంగ్రెస్‌ను నమ్మితే అరిగోస పడతాం

- సబ్బండ వర్గాలకు లబ్ధి చేకూరేలా బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో
- ఎన్నికల్లో ఆదరించండి... కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి
- రామగుండం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్



గోదావరిఖని, అక్టోబర్ 30, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం, కుట్ర, కాంగ్రెసు నమ్మితే మోసపోతాం, అరిగొస పడతామని, కాంగ్రెస్ పార్టీచెబుతున్న దొంగ మాటలను ప్రజలు ఎవరు నమ్మవద్దని వారికి బుద్ధి వచ్చేలా రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని రామగుండం శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం పాలకుర్తి మండలం బసంత నగర్ లో ప్రజా అంకిత యాత్రలో భాగంగా ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరామగుండం నియోజకవర్గానికి ఏమీ చేయని వారు ఒక అవకాశం ఇవ్వాలని దొంగ మాటలు చెప్తూ ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని, వారి మోసపూరిత మాటలను నమ్మితే మన బతుకులు ఆగం కావడం గ్యారెంటనిఅన్నారు. జిల్లా కెంద్రాల్లో మెడికల్ కళాశాలలు ప్రభుత్వం మాంజూరు చేసిన సందర్భంలో సిఎం కేసీఆర్ ని ఒప్పించి,మెప్పించి మెడికల్ కళాశాలను 500 కోట్లతో ప్రారంభించి కార్పోరేట్ వైద్యం పెద కుటుంభాలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. 6నెలలకోసారి మహిళలు వైద్య పరిక్షలు చేయుంచుకోవాలనీ,మెడికల్ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళ పేరిట పథకం తీసుకువచ్చిందన్నారు.రామగుండంలో జరిగిన అభివృద్ధి చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ దుర్మార్గమైన ప్రచారాలు చేస్తుందన్నారు. తెలంగాణ భవితకు భరోసా గా సబ్బండ వర్గాలు లబ్ధి చేకూరేలా బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రూపోందిచారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజహిత మ్యానిఫెస్టో రూపొందించారని తెలిపారు. ప్రజలందరు మళ్లీ తమకు మద్దతూగా నిలువాలనీ, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మూల విజయ రెడ్డి ,సర్పంచ్ లు కట్టగోల వేణుగోపాల్ రావు, మండల అధ్యక్షుడు ఇంజపురి నవీన్ కుమార్, నాయకులు అల్లం రాజన్న, ముల్కల కొంరయ్య, ముత్యం లక్ష్మన్, సర్వర్, దేవి లక్ష్మి నర్సయ్య, కాదాసు సంపత్, తిరుపతి రెడ్డి, మేకల కుమార్, ఆంజనేయులు, అసిఫ్, రవి, కుమార్, సూజాత, సత్తయ్య తదితరులు పాల్గోన్నారు.

## అవినీతికి పాల్పడే నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలి

- రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ



గోదావరిఖని, అక్టోబర్ 30, (మనం న్యూస్): అవినీతికి పాల్పడే నాయకులకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే, రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం 8ఇంక్లైన్ కాలనీలోని రాజీవ్ నగర్, లంబాడి తండా, తారక రామారావు నగర్, భాస్కర్ రావునగర్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉన్నానన్నారు. 8 ఇంక్లైన్ కాలనీ ప్రజలకు తనకు మంచి అనుబంధం ఉందని,ఇక్కడ అభివృద్ధికి సింగరేణితో కూడా మాట్లాడి అనేక రకాల అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. అవినీతి, భూకబ్జాలు, బెదిరింపులు చేస్తూ నియోజకవర్గాన్ని సర్వ నాశనం చేశారని పేర్కొన్నారు. ఇప్పుడు కొత్తగా ఇంకొక వ్యక్తి ఒక్క ఛాన్స్ అంటూ మీ దగ్గరికి ఓట్లు అడగడానికి వస్తున్నాడని, అతను గెలిస్తే కనీసం ప్రజలకు అందుబాటులో ఉండకుండావెళ్లి హైదరాబాదులో ఉంటాడన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే రామగుండం అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు.

### సోమారపు చెంతకు మాజీ కార్పొరేటర్ రవి నాయక్

మాజీ కార్పొరేటర్ రవి నాయక్ సోమారపు చెంతకు చేరారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ రామగుండం అభివృద్ధి చెందాలంటే, నీతివంతమైన పాలన అందించాలంటే అది కేవలం ఒక సోమారపుతో సాధ్యమని, అందుకని తాను సోమారపు సత్యనారాయణకి మద్దతు తెలుపుతున్నానన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు ధీటుగా ప్రచారంలో ముందుకు కొనసాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సోమారపు అరుణ్, లావణ్య,ల జాలి రాజమణి,కుసుమ రవినాయకు, కృష్ణ, ప్రవీణ్, బిక్షపతి, వీరన్న, సురెష్, సునీల్, చంద్రశేఖర్, డేవిడ్, సూరి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

- బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య



ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 30, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో సిరిసిల్ల నియోజకవర్గంలో కెటిఆర్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పిలుపునిచ్చారు. వీర్నపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆగయ్య మాట్లాడుతూ కల్వకుంట్ల తారక రామారావుని భారీ మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. అలాగే గత తొమ్మిది సంవత్సరాల్లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల గురించి గడపగడపకు తీసుకుపోవాలని కార్యకర్తలను కోరారు. కొండూరి రవీందర్రావు మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి అతిపెద్ద బలమన్నారు. ప్రచారంలో సైనికులుగా, కార్యకర్తలు పని చేయాలన్నారు. కెటిఆర్ గెలుపు కోసం కలిసికట్టుగా ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి, జడ్పిటిసి సభ్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్, సెస్ డైరెక్టర్, పార్టీ మండల అధ్యక్షులు, గ్రామ శాఖల అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

## దోపిడీ దళారుల నుండి రైతాంగాన్ని కాపాడాలి

- వడ్ల కొనుగోలు సెంటర్ల ఏర్పాటుకు సిపిఐ డిమాండ్



తిమ్మాపూర్, అక్టోబర్ 30, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో సోమవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వరి కల్లాల వద్ద ప్రైవేటు వడ్ల కొనుగోలు తూకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి మాట్లాడుతూ దాదాపు వర్షాకాలపు వరి ధాన్యం 10 రోజుల కింద మొదలై నప్పటికీ ఇంతవరకు ఐకెపి, డిసిఎంఎస్, పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లు నిర్వహించకపోవడంతో గ్రామాలలో దళారులు రైతుల దగ్గరికి వెళ్లి కనీస మద్దతు ధరను పక్కనపెట్టి, దళారులకు గిట్టుబాటు అయ్యే రేటు పెట్టి కొనుగోలు చేస్తున్నారు. దీనితో అన్నదాతలు ఆరు గాలం పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేక రైతు నష్టపోవలసి వస్తుంది అని, అదనంగా తరుగు పేరుతో మరో రెండు నుంచి మూడు కిలోలు ఎక్కు వగా జోకడం జరుగుతుంది. కావున వెంటనే ప్రభు త్వం తక్షణమే చొరవ తీసుకొని జిల్లా అధికారులను అప్రమత్తం చేసి కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేసి దళారుల నుండి రైతాంగాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గంగిపల్లి శంకర్, పోలంపల్లి గ్రామ శాఖ కార్యదర్శి ముత్త ఏళ్ల స్వామి, సీనియర్ నాయకులు రాజయ్య, ముత్త మల్లయ్య, శ్రీదర్, శ్రీను, గట్టాయ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ - బిజెపి ఒక్కటే

- దోపిడీ పాలనను తరిమేయాలి.
- ప్రవీణ్ జె టోనీ

సిరిసిల్ల, అక్టోబర్ 30, (మనం న్యూస్): బిఆర్ఎస్ - బిజెపి ఒక్కటే దోపిడీ పాలనను తరిమేయాలని ప్రవీణ్ జె టోనీ అన్నారు. సోమవారంనేరెళ్ళ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నేతల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్ళి ఆరు గ్యారంటీలపై విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ జె టోనీ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి అండగా ఉండి కాంగ్రెస్ పార్టీని అదరించాలని కోరారు.బీఆర్ఎస్ నేతల మోసపూరిత హామీలను ఎవ్వరు నమ్మవద్దని గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలేని బీఆర్ఎస్‌కు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. ఇంటింటి ప్రచారంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కమిటీ నాయకులు, జిల్లా మరియు మండల యూత్ కమిటీ నాయకులు, గ్రామ శాఖ నాయకులు అందరూ పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ పంట సాగుపై అవగాహన సదస్సు



సుల్తానాబాద్, అక్టోబర్ 30, మనం న్యూస్ : సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి రైతువేదిక నందు ఆయిల్ ఫామ్ పంట సాగు ప్రాముఖ్యత అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట ప్రాముఖ్యత,పోత్సహకాల గురించి మాట్లాడారు. ఆయిల్ ఫామ్ పంటకు 57 మొక్కలు సబ్సిడీ రూపంలో 20 రూపాయలకు మొక్కను అందిస్తుందని,డ్రిప్ సహాయంతో డి సీ, బిసి,90 పర్సెంట్,ఎస్సీ,ఎస్టీ 100 పర్సెంట్ సవీడి లభిస్తుందని అన్నారు. పాతరపంటల ప్రాముఖ్యత వివరం వ్యవసాయ పంటలు వారి తప్ప మిగిలిన పంటలను 3 సంవత్సరాల వరకు అంతర పంటలుగా పండించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గాజు, ఉద్యానవనశాఖ అధికారి జ్యోతి, ఎఈవో. ఎన్ సౌమ్య పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉన్నత లక్ష్యాలను సాధించాలి

- జడ్జీ ప్రియాంక




సుల్తానాబాద్, అక్టోబర్ 30, మనం న్యూస్ : విద్యార్థులు ఉన్నత లక్షా ్యలను సాధించాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి జిఎస్ ఎల్ ప్రియాంక అన్నారు. సోమవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి ప్రియాంక మాట్లాడుతూ న్యాయ సహాయం అందించడానికి మండల న్యాయ సేవాధికారి సంస్థ పనిచేస్తుందని,న్యాయ సహాయం పొందాలనుకునే వారు లీగల్ సర్వీసెస్ సెల్‌ను సంప్రదించవచ్చని అన్నారు. ప్రతి విద్యార్థి పాజిటివ్ దృక్పథంతో ఆలోచించి శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులను,గురువులను గౌరవించాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించేలా పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు చట్టాలపై అవగాహణ కలిగి ఉండాలని పేర్కొన్నారు. పలువురు న్యాయవాదులు వివిధ చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్‌రాబు, మహిళా అధ్యాపకులు ఆధ్వర్యంలో జడ్జీ ప్రియాంకను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషణ్ అధ్యక్షుడు భూసారపు బాలకిషన్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఎపీపీ శ్యాం ప్రసాద్, ఎజీపీ మేకల తిరుపతిరెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు పబ్బతి లక్ష్మీ కాంతరెడ్డి, ఆలూరి శ్రీనివాసరావులతో పాటు పలువురు న్యాయవాదులు వొడ్నాల రవీందర్, పెగడ శ్యాం సుందర్, నేరెళ్ల శంకరయ్య, బోయిని భూమయ్య, సామల రాజేంద్రప్రసాద్, ఆవుల శివకృష్ణ, అంబాల రాజు, రుద్రారపు నర్సయ్య, దొడ్డిపల్లి సూర్యనారాయణ, మాడూరి పృథ్వి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్. ప్రభాకర్, అధ్యాపకులు సునీల్, దేవేందర్, మేహరాజ్, హేమలత, అరుణ, కోర్టు సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలి

- కలెక్టర్ హేమంత్ సహదేవరావు



కొమురం భీమ్ ఆసిఫాబాద్, అక్టోబర్ 30, (మనం న్యూస్): శాసనసభ నియోజకవర్గ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఎస్పీ సురేష్ కుమార్ తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల నేపథ్యంలో చేసే ప్రతి ఖర్చుకు సంబంధించి వివరాలను నమోదు చేయాలని తెలిపారు. నామినేషన్ నమోదు అయిన నాటినుండి నవంబర్ 30 వ తేదీ పోలింగ్ జరిగే వరకు రాజకీయ పార్టీలు ఖర్చుల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని, ప్రతి ఖర్చు వివరాలను అభ్యర్థుల ఏజెంట్లు కచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. వ్యయ పరిశీలకుల కమిటీ వద్ద ఉన్న ఖర్చుల వివరాలు, అభ్యర్థుల వద్ద ఉన్న కత్తుల వివరాలలో తేడాలు ఉండకూడదని, ఎన్నికల జయ పరిశీలకులు రిజిస్టర్ లను 3 సార్లు తనిఖీ చేయాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించు ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాల కొరకు తప్పనిసరిగా ముందస్తు అనుమతులు పొందాలని, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే అభ్యర్థులు బ్యాంకు ఖాతాలు తెరవాలని, హెలిపాడ్ కొరకు ముందస్తు అనుమతులు పొందాలని, ఎన్నికల ప్రశాంతంగా జరిగే విధంగా రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పీలు, ఎన్నికల సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా ఆరెపల్లి మోహన్ ప్రచారం



తిమ్మాపూర్, అక్టోబర్ 30, (మనం న్యూస్): మానకొండూర్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఆరెపల్లి మోహన్ ప్రచార పర్వాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. సోమవారం ఆయన నిర్వహించిన బిజెపి ప్రజా దీవెన యాత్రలో ప్రజలు, అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొని ఆరెపల్లి మోహన్‌కు గ్రామ గ్రామాన డప్పుచప్పులతో, మంగళ హారతులతో మహిళలు, పెద్దలు, యువకులు ఘన స్వాగతం పలికారు. మరొక సారి ఎమ్మెల్యేగా చూడాలన్న ఆశ ఉంది అని అంటూ దీవెనలు, మద్దతు, భరోసాను ఇస్తూ తమ అభి మానాన్ని చాటుకున్నారు. సోమవారం గుండ్లపల్లి గ్రామంలో నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీలోకి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు చేరగా వారికి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆరేపల్లి మోహన్‌లు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం గంగాడి కృష్ణారెడ్డి, ఆరెపల్లి మోహన్‌లు మాట్లా డుతూ 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో, 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండు ఒక్కటేనని ఇందుకు గత చరిత్రే నిదర్శనమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న ఎన్నో రకాల సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేయడం లేదని ఆరోపించారు. బిజెపి బీసీ ముఖ్యమంత్రి ప్రకటనతో బీసీ లంతా ఎంతో ఆశగా బిజెపి వైపు చూస్తున్నారని, బిజెపి శ్రేణులు 30 రోజులు కష్టపడి పని చేస్తే నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి విషయంలో స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని ఆరోపించారు. దళిత బందు, గృహలక్ష్మి, బీసీ బందు లాంటి పథకాలను పూర్తి స్థాయిలో ఎక్కడైనా అమలు చేసారా అని వారు ప్రశ్నించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకునిగా పేరున్న ఆరెపల్లి మోహన్ ను ఎమ్మెల్యే గా గెలిపిం చాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, జిల్లా అధికార ప్రతినిధులు అలివేలు సమ్మిరెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర, కొలిపాక రాజు, మాజీ జెడ్పిటిసి, సీనియర్ నాయకులు ఎడ్ల జోగిరెడ్డి, తిమ్మాపూర్ మండల బిజెపి అధ్యక్షులు జగదీశ్వర చారి, ఆయా మండల అధ్యక్షులు శంకర్, అనిల్, సంతోష్, రాపాక ప్రవీణ్, మాజీ ఎంపీపీ దొంగల రాములుతో పాటు నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, శక్తి కేంద్ర ఇన్చార్యులు, పోలింగ్ బూత్ బాధ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అల్గిరెడ్డి అలక ఎటు దారి తీయనుంది..?

- స్వతంత్రునిగా బరిలో నిలుస్తారా...? కమలంతో మమేకమవుతారా..?
- కాంగ్రెస్ శ్రేణుల్లో అంతర్మథనం
- ప్రవీణ్ రెడ్డి నిర్ణయంపై హుస్నాబాద్ నియోజకవర్గంలో వాడి వేడిగా చర్చలు



చిగురుమామిడి, అక్టోబర్ 30, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి భంగపడ్డ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అడుగులు ఎటు పడనున్నాయోనని హుస్నాబాద్ నియోజకవర్గంలో వాడి వేడిగా చర్చలు సాగుతున్నాయి. తప్పనిసరిగా తనకే టికెట్ వస్తుందని భావించి దాదాపు ఆరు మాసాలుగా నియోజకవర్గంలోని పల్లెపల్లెనా ప్రచారం సాగించిన ప్రవీణ్‌రెడ్డికి మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ రూపంలో ఎదురు దెబ్బ తగిలింది. పార్టీ అధిష్టానం పొన్నం వైపు మొగ్గుచూపి, తనను విస్మరించిందన్న అలకతో ఉన్న ప్రవీణ్‌రెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నారో..? స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలువనున్నారా..? బిజెపిలో చేరి పోటీకి సయ్యంటారా..? పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండి కాంగ్రెస్‌లోనే కొనసాగుతారా..? అనే చర్చలు నియోజకవర్గ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారాయి. ఆయన ఎన్నికల బరిలో నిలిస్తే మాత్రం ఫలితాలను ప్రభావితం చేయడం మాత్రం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ రాక అసంతృప్తులుగా ఉన్న నియోజకవర్గాల్లో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం ఒకటి. హుస్నాబాద్ నియోజకవర్గంలో టికెట్ తమకంటే తమకే దక్కుతుందని ముందు నుండి ఎదురుచూసిన వారిలో మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ఒకరు. మొదటినుండి అధిష్టానం తనకే టికెట్ కేటాయిస్తుందని ఆశలు పెట్టుకున్నారు . రెండు నెలల క్రితం మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌కు రావడం ఇక్కడికే చిరునామాతో పాటు ఓటు హక్కును కూడా కరీంనగర్ నుండి హుస్నాబాద్‌కు మార్చడం చక చక జరిగిపోయాయి. అప్పటివరకు తానే ఎమ్మెల్యే బరిలో ఉంటానన్న అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి ఆశలు ఆవిరి అయిపోయాయి. అప్పటినుండి ఎవరి కార్యక్రమంలో వారే పాల్గొనడం ప్రెస్ మీట్లు నిర్వహించుకోవడం జరుగుతూ రావడంతో దూరం పెరిగింది. ఒకానొక సమయంలో ఏఐసీసీ కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జి క్రిస్టోఫర్ ఎదుట పొన్నం ప్రభాకర్, ప్రవీణ్ రెడ్డికి చెందిన కార్యకర్తలు కొట్టుకోవడం ఉన్న పరువు కాస్తరచ్చకెక్కడం చర్చలకు దారితీసింది. అధిష్టానం ఇద్దరికీ ఎంత నచ్చ చెప్పాలని చూసినా ఎవరికి వారే ఉంటూ టికెట్ విషయంలో ఢిల్లీ లెవె ల్‌లో మంతనాలు జరిపా రు. కాగా అధిష్టానం కాంగ్రె స్ పార్టీ తరపున టికెట్ మా జీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కు కేటాయించడంతో ఒక్క సారిగా సీన్ మారిపోయింది. శనివారం సాయంత్రం ప్రకటించిన సెకండ్ లిస్టులో మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డికి టికెట్ దక్కకపోవడంతో తీవ్ర నిరాశలో ఉన్నారు. అంతేకా కుండా నాలుగు నెలల నుండి కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం చేయడాని కి గ్రామంలోని గడపగడపకు తిరిగి పార్టీ యొక్క ఉనికిని కాపాడి ప్రజల్లో కి తీసుకెళ్లడానికి విశ్వ ప్రయత్నాలు చేసిన చివరికి నిరాశే ఎదురైందని ప్రవీణ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం. స్థానికుడినైన తనను కాదని స్థానికేతరుడైన పొన్నం ప్రభాకర్ కు టికెట్ ఎలా ఇస్తారని ఆదివా రం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రవీణ్ రెడ్డి అధిష్టానాన్ని ప్రశ్నించడం కొసమెరుపు. 2009 నుండి 2014 వరకు ఎమ్మెల్యే గా ఉండి కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను కాపాడుకుంటూ వచ్చానని చివరి నిమిషం లో అధిష్టానం తనను మోసం చేసి ప్రభాకర్ కు టికెట్ కేటాయించడం ప్రవీణ్ రెడ్డితో పాటు కార్యకర్తలు, ముఖ్య అనుచరులు జీర్ణించుకోలేకపో తున్నారని బహిరంగంగానే వెలిబుచ్చారు. కాంగ్రెస్ పార్టీ తనకు టికెట్ కే టాయించకపోవడం పట్ల తీవ్ర మనోవేదనకు గురైన అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి దారి ఎటువైపు అని నియోజకవర్గంలో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మా రింది. కాంగ్రెస్ పార్టీ తనకు టికెట్ కేటాయించకపోతే ప్రవీణ్ రెడ్డి బిజెపి లోకి వెళ్తారని ప్రచారం జరిగింది. కానీ కార్యకర్తలు, ముఖ్య అనుచరులు ఇండిపెండెంట్ గా పోటీ చేస్తే నియోజకవర్గంలో తమ సత్తా ఏంటో నిరూ పించుకోవచ్చని అంటున్నట్లు వినికిడి. ఏదేమైనప్పటికీ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతారా? ఇండిపెండెంట్ గా పోటీ చేస్తారా? రెండు కాదని బిజెపిలోకి వెళ్తారా అనేది మరికొంత స మయం వరకు వేచి చూడాల్సిందే.

# అభివృద్ధిని చూసి ఓటేయండి

- మరోసారి అవకాశమిస్తే.. మరింత అభివృద్ధి చేస్తా..
- మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్, అక్టోబర్ 30, (మనం న్యూస్): కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన అభివృద్ధి, అమలైన సంక్షేమ పథకా లను చూసి తనకు ఓటేయాలని మంత్రి, బిఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ అన్నారు. ప్రజలు మరోసారి అవకాశమిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. సోమవారం స్థానిక సీతారాంపూర్ 21, 22 డివిజన్లలో మహిళల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గంగుల మాట్లాడుతూ ఆడబిడ్డల ఆశీర్వాదమే తనకు కొండంత బలమన్నారు. 2009, 2014, 2018 ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయాలు అందించిన ఆడబిడ్డలకు కతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్, బిజెపిలు ఢిల్లీ పార్టీలని, ఆ పార్టీలకు ఓటు వేస్తే తెలంగాణ మరోసారి గుడ్డిదీపం అవుతుందని ఆందోళనవ్యక్తం చేశారు. తెచ్చుకున్న తెలంగాణ ఇప్పుడిప్పుడే అభివృద్ధిలో దూసుకుపోతుందని, అభివృద్ధి చెందుతున్న తెలంగాణను మరోసారి దొంగల పాలు చేయొద్దని కోరారు. ఎన్నికల వేళ కాంగ్రెస్, బిజెపిలు ఓట్ల కోసం వస్తున్నాయని, పవిత్రమైన ఓటును ఆ పార్టీలకు వేసి వృధా చేయొద్దన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



ఎలిగేడు, అక్టోబర్ 30, మనం న్యూస్ : ఎలిగేడు మండలం, శివపల్లి గ్రామంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణారావు నివాసంలో సోమవారం సుల్తానాబాద్ మండలం మంచిరామి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పురెళ్ల సంపత్‌గౌడ్,పురెళ్ల శ్రీనివాస్‌గౌడ్, పల్లెర్ల కుమార్‌గౌడ్, తమ్మనవేణి మధునయ్య, కుమార్, ఏగోలపు రామూర్తిగౌడ్, రాజేశంగౌడ్, తమక్కనవేని రమేష్, పురెళ్ల రాజుగౌడ్, కొలిపాక రవి, కొట్టె అక్షయ్, సింగరపు సంపత్, ఏగోల్లపు మొండయ్య గౌడ్‌లను పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, పాల్గొన్నారు.

## గోమాతను రక్షించేందుకు రోడ్ రోలర్ గుర్తుకు ఓటెయ్యండి

- యుగ తులసి పార్టీ అభ్యర్థి కాసెట్టి కుమార్



హుజురాబాద్ టౌన్, అక్టోబర్ 30 (మనం న్యూస్): గోమాతను కొలిచినట్లయితే సకల దేవతలను కొలిచినట్లని మన పెద్దలు చెబుతుంటారని, అందుకే గోమాతను రక్షించే యుగ తులసి పార్టీ గుర్తు రోడ్ రోలర్‌కు ఓటు వేసి గెలిపించాలని హుజురాబాద్ నియోజకవర్గ యుగ తులసి పార్టీ అభ్యర్థి కాసెట్టి కుమార్ ప్రజలను కోరారు. సోమవారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి హుజురాబాద్ అభ్యర్థిగా నియమించిన పార్టీ అధ్యక్షుడు శివకుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గోమాతలను రక్షించేందుకు వెయ్యి ఎకరాల భూమి అడిగితే త్వరలోనే ఇస్తామని చెప్పి ఇవ్వకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తికి లోనై తమ పార్టీ ఈ నిర్ణయాన్ని తీసుకుందని చెప్పారు. మొదటి విడతగా ఏడు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఖరారు చేసినట్లు వివరించారు. రానున్న రోజుల్లో మిగతా అభ్యర్థులను కూడా ప్రకటిస్తామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఏసీ రమేష్, పాలిక వెంకటేశ్వర్లు, రాము, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం అందించాలి

- ఎంఇవోకు మధ్యాహ్న భోజన కార్మికుల వినతి



వేములవాడ, అక్టోబర్ 30, (మనం న్యూస్): ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారంతో పాటు పౌష్టికాహారం గల మధ్యాహ్నం భోజనం అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులు అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసి అనుబంధ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం యూనియన్ జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ కొంత మంది అధికారులు కార్మికులను వేధింపులకు గురి చేసున్నారన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యతమైన భోజనం, అల్పాహారం కోడిగుడ్లు ఇవ్వాలన్నారు. అలాగే కార్మికులను అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల డిమాండ్ ప్రకారం ప్రభుత్వం నిత్యవసర సరుకులు పంపిణీ చేసి గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేసి కోడిగుడ్లను ప్రభుత్వం ఇచ్చి టిఫిన్ సామాను ప్రభుత్వం ఇచ్చి మధ్యాహ్న భోజన కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు వంకాయల నరసమ్మ, సాయిలు, లక్ష్మి, సరోజన, కనక లక్ష్మి, సత్యవ్వ, వెంకటప్ప, రజియా బేగం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కురుమ సంఘ సభ్యులు



తిమ్మాపూర్, అక్టోబర్ 30, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలోని కురుమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సోమవారం పర్లపల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో రసమయికి సామూహికంగా మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం సభ్యులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడే నాయకుడు ఎమ్మెల్యే రసమయి అని, అందుకే వారికి వచ్చే ఎన్నికల్లో గెలిపించేందుకు బేషరతుగా మద్దతు తెలుపుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు చెంచు అంజయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్, గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపల్లి చంద్రమౌళి, ముప్పిడి హర్షవర్ధన్ రెడ్డి, ఉప సర్పంచ్ సుద్దాల రాజేష్, కరీంనగర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రావ రాజు, చిందం చంద్రమౌళి, కనకం రాములు, పెద్ది కొమురయ్య, ఏనుగుల మల్లయ్య, గడ్డం సుధాకర్, ఒగ్గెర రాజయ్య, ఒగ్గర కొమురయ్య, తాటిపల్లి సతీశ్, ఏనుగుల లచ్చయ్య, మల్లయ్య, గుంటి రాములు, గుంట మల్లయ్య, పాల్గొన్నారు.

## మంచిర్యాల బిఎస్పి అభ్యర్థిగా తోట శ్రీనివాస్

- బెల్లంపల్లి బరిలో జాడి నర్సయ్య



మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 30, (మనం న్యూస్): మంచిర్యాల నియోజకవర్గ బిఎస్పి అభ్యర్థిగా తోట శ్రీనివాస్‌ను ఆ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సోమవా రం ప్రకటించారు. అదే విధంగా బెల్లంపల్లి నియోజక వర్గ అ భ్యర్థిగా జాడి నర్సయ్య అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. మంచి ర్యాల నుంచి బరిలో నిలువనున్న తోట శ్రీనివాస్ ఇటీవలే బిఎ స్పిలో చేరి నియోజకవర్గ బిఎస్పి ఇన్చార్జ్ గా కొనసాగుతున్నారు. నస్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఉన్న తోట శ్రీనివాస్ బిఆర్ఎస్ నుంచి వెనుకబడిన కులాల నాయకునిగా టికెట్ ఆ శించారు. అయితే ఆ పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే నడిపెల్లి దివాక ర్ రావుకే తిరిగి టికెట్ ఇవ్వడంతో నిరాశ చెందిన శ్రీనివాస్ బిఎస్పిలో చేరారు.



# ఇన్నాళ్లు టీఎస్పీఎస్సీని ఎందుకు ప్రక్షాళన చేయలేదు

## నవంబర్ 1న బీజేపీ అభ్యర్థుల మూడో జాబితా విడుదల చేస్తాం

## ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్నా

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 30 (మనం న్యూస్): బీఆర్ఎస్ ప్రభుత్వ అసమర్థత వల్లే తెలంగాణలో ఉద్యోగాల భర్తీ జరగలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేస్తామని మంత్రి కేటీఆర్ ఇప్పుడు అంటున్నారని.. ఇన్నాళ్లు అధికారంలో ఉండి ఎందుకు ప్రక్షాళన చేయలేదని ప్రశ్నించారు. హైదరాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. నెల క్రితం వరకు టీఎస్పీఎస్సీతో తమకేం సంబంధం లేదన్నారు. మాకేం సంబంధం లేదన్న వ్యక్తి డిసెంబర్ 3 తర్వాత ఎలా ప్రక్షాళన చేస్తారు? కేటీఆర్ పగటి కలలు కనటం మానుకోవాలి. నిరుద్యోగులకు మేలు చేయాలనే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేదు. చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికే ఉద్యోగాలు భర్తీ చేసేవారు. ప్రభుత్వ అసమర్థత వల్లే పేపర్లు లీక్ అయ్యి, ఉద్యోగాల భర్తీ జరగలేదు'' అని ఆరోపించారు.

**నవంబర్ 1న మూడో జాబితా**

మరోవైపు, నవంబర్ 1న బీజేపీ అభ్యర్థుల మూడో జాబితాను విడుదల చేయనున్నట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. ''అందరి అభిప్రాయాల మేరకు.. అభ్యర్థులను ప్రకటిస్తున్నాం. జనసేనతో పొత్తుపై చర్చలు జరుగుతున్నాయి. ఎన్డీయేలో జనసేన భాగస్వామ్య పార్టీ. బీజేపీ మేనిఫెస్టోపై కసరత్తు చేస్తున్నాం. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్నా. ప్రజాస్వామ్యంలో దాడులకు చోటు లేదని అన్నారు.

# ఆ ప్రచారంలో నిజం లేదు

## బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు



దుబ్బాక, అక్టోబర్ 30 (మనం న్యూస్): సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో బీఆర్ఎస్ ఎంపీ, ఆ పార్టీ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడికి తానే కారణమని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు తెలిపారు. కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి జరగడం దురదృష్టకరం. దాడికి పాల్పడిన నిందితుడు ఓ ఛానెల్ రిపోర్టర్ అని వెబ్‌సైట్ లో ఉంది. ఫేస్‌బుక్ పేజీలో కాంగ్రెస్ నేతలతో ఉన్న ఫొటోలు ఉన్నాయి. నిందితుడు ఏ పార్టీ వ్యక్తి అనేది సీపీ స్పష్టంగా చెప్పి ఉంటే బాగుండేది. ప్రభాకర్ రెడ్డిపై దాడి ఘటనతో నాకు ఎలాంటి సంబంధం లేదు. అనవసరంగా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. తప్పు చేసిన వాళ్లు మా కార్యకర్తలైతే నేనే తీసుకొచ్చి అప్పగిస్తాను. దళితబంధు రాలేదనే ఆవేదనతోనే దాడి చేశాడని మీడియాలో వచ్చింది. పోలీసుల విచారణలో నిజానిజాలు తెలుస్తాయి. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వార్తలు కార్యకర్తలు నమ్మొద్దు అని రఘునందన్ రావు అన్నారు. దాడి తర్వాత బీజేపీ కార్యకర్తలను అదుపులోకి తీసుకుంటున్నారని అసహనం వ్యక్తం చేశారు.

# నేడు హుజురాబాద్ నుంచి ఈటల ఎన్నికల శంఖారావం



హైదరాబాద్, అక్టోబర్ 30 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా హుజురాబాద్లో ఎన్నికల శంఖారావంను ప్రారంభించనున్నారు బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్. ఉదయం 8 గంటలకు జమ్మికుంట మండలం నాగారం ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల అనతరం స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో పాల్గొంటారు. ఉదయం 10:00లకు కమలాపూర్ మండలం బత్తినివానిపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజల్లో పాల్గొంటారు. అక్కడి నుండి బైక్ ర్యాలీ ద్వారా కన్నూరు క్రాస్ రోడ్ లోని ఉమామహేశ్వర గార్డెన్‌కు చేరుకుని బీజేపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. ఇదిలా ఉంటే.. నిన్న ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. బడుగులకు అధికారం రాకుండా కేసీఆర్ అడ్డుకున్నారని మండిపడ్డారు. మాటలు చెప్పి దళితులను కేసీఆర్ మోసం చేశారన్నారు. గిరిజన, ఆదివాసీ బిడ్డలను కేసీఆర్ మోసం చేశారని విమర్శించారు. అందరినీ మోసం చేసి ఆయన కుటుంబం తెలంగాణను పాలిస్తోందన్నారు. బీసీలకు కేసీఆర్ అన్యాయం చేశారని.. బీసీలు అంటే కేసీఆర్కు చిన్న చూపు, చులకనా అంటూ వ్యాఖ్యలు చేశారు. దేశానికి బీసీని ప్రధాని చేసింది బీజేపీ అని చెప్పుకొచ్చారు. దళిత, మైనారిటీ, గిరిజన బిడ్డలను దేశ రాష్ట్రపతిని చేసింది బీజేపీ మాత్రమే అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ కూడా బీసీలను పట్టించుకోలేదన్నారు. తెలంగాణలో అణగారిన వర్గాలను కాంగ్రెస్ చిన్న చూపు చూసిందని తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బీసీలకు ఎంత మందికి టికెట్‌ను ఇచ్చారో చూశామన్నారు. బీజేపీ మాత్రం బీసీలకు 40 టికెట్లను కేటాయించబోతోందని తెలిపారు. కాబట్టి బీజేపీకి మద్దతు ఇవ్వాలని తెలంగాణ సమాజాన్ని కోరుతున్నానని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# కత్తి కలకలం



ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని పరామర్శించిన సీఎం కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి)

దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి షేక్‌హ్యాండ్ కోసం వచ్చి క్షణాల వ్యవధిలో కత్తితో ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడికి పాల్పడ్డాడు. వెంటనే అప్రమత్తమైన గన్‌మెన్ ఆ సంఘటనను అడ్డుకోవడంతో పెద్ద ప్రమాదమే తప్పిందని చెప్పవచ్చు. కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడికి పాల్పడిన దుండగుడిని చితకబాది పోలీసులకు అప్పగించారు బిఆర్ఎస్ కార్యకర్తలు.

**పోలీసుల అదుపులో నిందితుడు**

ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నానికి పాల్పడింది మిరుదొడ్డి మండలం పెద్దచెప్యాల గ్రామానికి చెందిన గటాని రాజుగా గుర్తించామన్నారు పోలీస్ కమీషనర్ శ్వేత. ప్రశాంతంగా సాగుతున్న ప్రచారంలో రాజు ఒక్కసారిగా కత్తితో దాడికి పాల్పడ్డాడని, వెంటనే అప్రమత్తమైన గన్‌మెన్, స్థానికులు అతనికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారన్నారు. రాజుకు గాయాలు కాగా అతన్ని కూడా ఆసుపత్రిలో చికిత్స నిర్వహిస్తున్నామని, సంఘటనపై పూర్తి స్థాయి విచారణ జరుపుతున్నామన్నారు.

**వెనువెంటనే స్పందించిన మంత్రి హరీష్‌రావు**



దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం జరిగిందని తెలుసుకున్న మంత్రి హరీష్‌రావు వెనువెంటనే సంఘటనా స్థలానికి వాయువేగంతో చేరుకున్నారు. నారాయణఖేడ్ వెళ్తున్న క్రమంలో విషయాన్ని తెలుసుకున్న హరీష్‌రావు వెనువెంటనే ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. గజ్వేల్‌లో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తున్నారని తెలుసుకొని నేరుగా ఆసుపత్రికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. పేగుకు గాయం కావడంతో ఎలాంటి ఇన్ఫెక్షన్ సోకకుండా ఆపరేషన్ నిర్వహించగా ఐసియుకు తరలించినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో దాడులు మంచి పద్ధతి కాదని, దీని వెనుక ఎవరున్నారో వెనువెంటనే విచారణ చేయాలన్నారు.

**దుబ్బాక బంద్**

కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడిని నిరసిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు చేయడంతోపాటు మంగళవారంనాడు దుబ్బాక బంద్‌కు పిలుపునిచ్చింది బిఆర్ఎస్.

**ఎంపీ ప్రభాకర్ రెడ్డిపై దాడి..**

**ఈసీ చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నా: కేటీఆర్**

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన దాడిని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ ఖండించారు. ట్విటర్ వేదికగా స్పందించిన కేటీఆర్.. నిరాశతో ఉన్న కాంగ్రెస్ భౌతికదాడులకు దిగుతోంది. మా నేతలను భౌతికంగా అంతం చేసేందుకు ప్రయత్నిస్తోంది. ప్రజాస్వామ్యంలో హింస, దాడులకు తావు లేదు. ఘటనపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నా అని తెలిపారు.

హైదరాబాద్, అక్టోబర్ 30 (మనం న్యూస్): కత్తిపోట్లకు గురైన మెదక్ పార్లమెంట్ సభ్యుడు, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి ని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సోమవారం రాత్రి పరామర్శించారు. యశోదా ఆసుపత్రికి వెళ్లిన సీఎం కేసీఆర్.. ప్రభాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిపై తీశారు. ఆందోళన చెందవద్దని ప్రభుత్వం, పార్టీ అండగా ఉంటుందని సీఎం పేర్కొన్నారు. ప్రభాకర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎప్పటికప్పుడు ప్రభాకర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని సమీక్షించాలని అక్కడే ఉన్న వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావును సీఎం ఆదేశించారు. కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం సంఘటన దురదృష్టకరమని కేసీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన పై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటామని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల సభలను ముగించుకుని హెలికాప్టర్‌లో సోమవారం సాయంత్రం బేగం పేట ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి హుటాహుటిన యశోద హాస్పిటల్ కు వెళ్లాలని భావించారు. అయితే ప్రభాకర్ రెడ్డికి ఆపరేషన్ జరుగుతున్నదని ఇంకా రెండు, మూడు గంటలు సమయం పడుతుందని సమాచారం అందడంతో ముఖ్యమంత్రి 8 గంటల ప్రాంతంలో హాస్పిటల్‌కు చేరుకుని ప్రభాకర్ రెడ్డిని పరామర్శించారు. హాస్పిటల్‌కు భారీ సంఖ్యలో తరలి వచ్చిన నాయకులు , కార్యకర్తలకు కూడా ముఖ్యమంత్రి ధైర్యం చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట మంత్రులు తన్నీరు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎంపీ పోతుగంటి రాములు, ఎమ్మెల్సీ మధుసూదనా చారి తదితరులు ఉన్నారు.

కాగా, దాడిలో తీవ్ర గాయాలపాలైన ప్రభాకర్‌రెడ్డికి.. వైద్యులు దాదాపు నాలుగు గంటల పాటు శ్రమించి ఆపరేషన్ నిర్వహించారు. చిన్న ప్రేగుకు నాలుగో చోట్ల గాయాలయ్యాయని వైద్యులు చెప్పారు. పది సెంటీమీటర్ల మేర చిన్నపేగును తొలగించినట్లు పేర్కొన్నారు. గ్రీన్ ఛానెల్‌తో హైదరాబాద్‌కు తరలించకపోతే మరింత ఇబ్బంది అయ్యేదన్నారు. రక్తం అంతా కడుపులో పేరుకుపోయిందని తెలిపారు. లోపల రక్తం పేరుకుపోవడం, ప్రేగుకు నాలుగుచోట్ల గాయాలు కావడంతో సర్జరీ ఆలస్యం అయ్యిందని చెప్పారు. ప్రస్తుతం ఆయనను ఐసీయూలో ఉంచి చికిత్స కొనసాగిస్తున్నట్లు వివరించారు.

## ఎంపీపై దాడిని ఖండించిన గవర్నర్

### డీజీపీకి కీలక ఆదేశాలు



ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన దాడి ఘటనను గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఖండించారు. ఎన్నికల ప్రచారంలో ఉన్న సమయంలో ఈ దాడి జరిగడంపై ఆందోళన వ్యక్తం చేసిన ఆమె.. ఇక నుంచి సెక్యూరిటీ చర్యలపై ఎక్కువ దృష్టి సారించాలంటూ డీజీపీని ఆదేశించారు. ప్రస్తుతం జరిగిన ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని, ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్య వ్యవస్థకు సవాలు వంటిదని ఒక ప్రకటనలో గవర్నర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో జరిగిన ఘటనను దృష్టిలో పెట్టుకుని ఇక నుంచి పోటీలో ఉన్న అభ్యర్థులకు, ప్రచారంలో పాల్గొనేవారి భద్రత కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగాలంటే పోలీసు భద్రత పటిష్టంగా ఉండాలని సూచించారు. గాయాలపాలైన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకునేలా మెరుగైన వైద్య చికిత్స లభించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు.

## నిందితునిపై కేసు నమోదు

### పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత



సిద్దిపేట : దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం చేసిన నిందితునిపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత ఒక ప్రకటనలో తెలిపారు. దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న ప్రభాకర్ రెడ్డిపై మిరుదొడ్డి మండలం పెద్ద చెప్యాల గ్రామానికి చెందిన గడ్డం రాజు (38) అనే వ్యక్తి కత్తితో దాడి చేశాడు. దీంతో ప్రభాకర్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న ప్రభాకర్ రెడ్డిని ప్రాథమిక చికిత్స నిమిత్తం గజ్వేల్ దవాఖానకు తరలించామని, అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించినట్లు సీపీ తెలిపారు.

# ప్రభాకర్ రెడ్డి కోలుకోడానికి చాలా టైం పడుతుంది : వైద్యులు

హైదరాబాద్, అక్టోబర్ 30 (మనం న్యూస్): కత్తి దాడికి గురైన దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి కోలుకోడానికి చాలా సమయం పడుతుందని, చిన్న పేగుకు నాలుగు చోట్ల లోతైన గాయం కావడంతో మూడు గంటలకు పైగా సర్జరీ చేశామని సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రి వైద్యులు తెలిపారు. నాలుగు రోజుల పాటు అబ్జర్వేషన్లో ఉండాల్సి వస్తుందని, ఆ తర్వాతనే కోలుకోడానికి ఎంత సమయం పడుతుందో స్పష్టత వస్తుందని ట్రీట్‌మెంట్ అందించిన డాక్టర్ విజయకుమార్ తెలిపారు. దాడి జరిగిన తర్వాత గజ్వేల్లోని ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స జరిగిందని, ఆ గాయంతోనే తమ ఆస్పత్రికి వచ్చారని, వెంటనే డాక్టర్ల బృందం ఎమర్జెన్సీ వార్డుకు తరలించి ట్రీట్‌మెంట్ మొదలుపెట్టిందని తెలిపారు. చిన్న పేగుకు బలమైన గాయం అయినట్లు డాక్టర్లు నిర్ధారించడంతో వెంటనే సర్జరీ చేయాలనే నిర్ణయానికి వచ్చారని డాక్టర్ విజయకుమార్ తెలిపారు. లాప్రోస్కోపిక్ పద్ధతిలో సర్జరీ చేయడంలో ఉన్న ఇబ్బందులు, పరిమితులను దృష్టిల పెట్టుకుని జనరల్ సర్జరీ చేయక తప్పలేదన్నారు. కడుపులో చిన్న, పెద్ద పేగులు కలిపి మొత్తం 4 చోట్ల గాయమైందని, ఈ కారణంగానే సర్జరీ టైమ్లో చిన్న పేగులో 15 సె.మీ.ల మేర తొలగించామని వివరించారు. ఈ తరహాలో సర్జరీ జరిగిన తర్వాత రోగి కోలుకోవడానికి సమయం పడుతుందన్నారు. దీనికి తోడు ప్రభాకర్‌రెడ్డికి హైపర్ టెన్షన్ సమస్య ఉందన్నారు. మెడికో లీగల్ కేస్ కావడంతో అన్ని శాంపిల్స్ సేకరించి భద్రపరిచినట్లు తెలిపారు. నాలుగు రోజుల తర్వాతే ఏ మేరకు కొలుకున్నారో చెప్పగలమన్నారు. అనంతరం వార్డుకి షిఫ్ట్ చేస్తామన్నారు.

**కత్తి గాయం 6 సెం.మీ. :**

ఎంపీ ప్రభాకర్‌రెడ్డికి బొడ్డుకి కుడి భాగంలో ఆరు సెంటీమీటర్ల మేర కత్తి గాటుతో గాయమైందని ట్రీట్‌మెంట్ ఇచ్చిన డాక్టర్ ప్రసాదరావు తెలిపారు. సీ.టీ. స్కాన్ చేయడం ద్వారా శరీరం లోపల రక్తస్రావం అవుతునట్టు గుర్తించామన్నారు. చిన్న పేగుకి నాలుగు చోట్ల గాయమైందని, 'కీ హోల్' విధానం ద్వారా శస్త్ర చికిత్స చేయలేమనే అంచనాతో జనరల్ సర్జరీ చేయాల్సి వచ్చిందన్నారు. తక్కువ సమయంలోనే ఆస్పత్రికి రావడంతో ఇన్ఫెక్షన్ సమస్య తలెత్తలేదని, ప్రాణాపాయం నుంచి సేవ్ చేయగలిగామన్నారు. చిన్న పేగును 15 సెం.మీ.ల మేర తొలగించడంతో చిన్న కుట్లు వేశామన్నారు. కనీసంగా పది రోజుల పాటు ఆస్పత్రిలో ఉండాల్సి వస్తుందన్నారు. దాదాపుగా మొత్తం వంద మంది వైద్యులు ఒక టీమ్‌గా వెంటనే స్పందించారని, గాయం చిన్నదే అయినా తీవ్రత, బ్లీడింగ్ కారణంగా ఇంటెన్సివ్ ట్రీట్మెంట్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు.

# దొంగ చేతిలో కాంగ్రెస్ పార్టీ బందీ

## మాజీ ఎంఎల్ఏ విష్ణువర్ధన్‌రెడ్డితో మంత్రి హరీశ్‌రావు భేటీ

హైదరాబాద్, అక్టోబర్ 30 (మనం న్యూస్): ఓటుకు నోటు కేసు దొంగ చేతిలో కాంగ్రెస్ పార్టీ బందీ అయిందని మంత్రి హరీశ్ రావు విమర్శించారు. డబ్బులకు సీట్లు అమ్ముకుంటున్నారని ఆ పార్టీ నేతలే విమర్శిస్తున్నారని చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డితో మంత్రి హరీశ్‌రావు భేటీ అయ్యారు. ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో ఆయన పార్టీలో చేరడానికి ఓకే చెప్పారు. అనంతరం ఇరువురు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ కొన్ని ముఠాల చేతిలోకి వెళ్లిందని విష్ణు బాధపడ్డారని మంత్రి హరీశ్ రావు చెప్పారు. తెలంగాణ ఉద్యమంతో ఆయనకు అవినాభావ సంబంధం ఉందన్నారు. తెలంగాణ కోసం నిలబడ్డ ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌లో చేరేందుకు అంగీకరించారని, ఆయనకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. విష్ణు, తాను అసెంబ్లీలో కలిసి పనిచేశామన్నారు. తెలంగాణ హక్కుల కోసం దివంగత పీజేఆర్ పనిచేశారని చెప్పారు. ఆయన కార్మిక, పేదల నాయకుడని పేర్కొన్నారు. ఒకప్పుడు హైదరాబాద్ అంటే పీజేఆర్.. పీజేఆర్ అంటే కాంగ్రెస్ అన్నట్లుగా ఉండేదని తెలిపారు. సీఎల్పీ పదవికి పీజేఆర్ వన్నె తెచ్చారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో ఈ పరిస్థితి వస్తదని ఎప్పుడూ అనుకోలేదని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్‌లో గాంధీ భవన్‌ను అమ్మే పరిస్థితి ఉందని విమర్శించారు. త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలో చేరుతామన్నారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు టికెట్ల కేటాయింపు వ్యవహారంపై కాంగ్రెస్‌లో చిచ్చు రేపింది. గత కొన్నేండ్లుగా పార్టీకోసం పనిచేస్తున్నప్పటికీ టికెట్లు దక్కకపోవడంతో పలువురు కీలక నేతలు ఆ పార్టీని వీడుతున్నారు. ఇప్పటికే జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ బీఆర్ఎస్‌లో చేరారు. సీనియర్ నేత, మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి, జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి పార్టీకి రాజీనామా చేశారు. గత రాత్రి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన విషయం తెలిసిందే.



**కలలో కూడా ఈ పరిస్థితి వస్తుందనుకోలేదు: పీవీఆర్**

ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో ఈ పరిస్థితి వస్తుందని కలలోకూడా ఊహించలేదని పేర్కొన్నారు. మా నాన్న(పీజేఆర్) 35 ఏళ్లు, తాను 17 ఏళ్లు కాంగ్రెస్‌కు సేవ చేశామని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్‌లో గాంధీభవన్‌ను అమ్మేసే పరిస్థితులు వచ్చాయని విమర్శించారు.

# 43 మందితో బిఎస్పీ రెండో జాబితా విడుదల

## వరంగల్ ఈస్ట్ నుంచి ట్రాన్స్‌జెండర్ పుష్పిత లయకు అవకాశం



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల రెండో జాబితాను బహుజన సమాజ్ పార్టీ విడుదల చేసింది. 43 మంది అభ్యర్థుల పేర్లను బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. సోమవారం లక్డీకపూల్లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రెండో జాబితాకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మొదటి జాబితాలో 20 మంది అభ్యర్థులను ప్రకటించగా రెండో జాబితాలో 43 మందిని ప్రకటన చేశారు. దీంతో ఇప్పటి వరకు బీఎస్పీ 63 మంది అభ్యర్థులను ప్రకటించగా మరో 56 స్థానాలకు ప్రకటించాల్సి ఉంది. కాగా రెండో జాబితాతో వరంగల్ ఈస్ట్ నుంచి పుష్పిత లయ అనే ట్రాన్స్ జెండర్ పేరును ఖరారు చేశారు. దీంతో ఈసారి ఎన్నికల్లో పోటీ చేయబోతున్న తొలి ట్రాన్స్‌జెండర్‌గా నిలవనున్నారు.

# టీ టీడీపీ అధ్యక్ష పదవికి కాసాని జ్ఞానేశ్వర్ రాజీనామా



హైదరాబాద్, అక్టోబర్ 30 (మనం న్యూస్): తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవికి కాసాని జ్ఞానేశ్ సోమవారం రాజీనామా చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు దూరంగా ఉండాలని పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నిర్ణయించిన నేపథ్యంలో మనస్థాపంతో రాజీనామా చేసినట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ.. చంద్రబాబు కోరితేనే ఖమ్మంలో మీటింగ్‌ను ఏర్పాటు చేశానని, తర్వాత నిజామాబాద్లో మీటింగ్ పెట్టాలని సూచించినట్లు పేర్కొన్నారు. ఇంటింటికీ టీడీపీ అని, 41వ ఆవిర్భావ సభను పెట్టించారన్నారు. చంద్రబాబును జైలులో కలిసి వచ్చానని.. లోకేశ్‌కు ఫోన్ చేస్తే కూడా లిఫ్ట్ చేయలేదన్నారు. అభ్యర్థులు సొంత డబ్బులు పెట్టుకునే వాళ్లే ఎన్నికల్లో నిలబడాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. చంద్రబాబు ఎన్నికల్లో నిలబడడం లేదని చెప్పారన్నారు. తనను పార్టీలోకి ఎందుకు పిలిచారని చంద్రబాబును ప్రశ్నించానని.. అభ్యర్థులు ఉండి తయారై ఉన్నారన్న ఆయన.. క్యాడర్కు పార్టీలో ఉండి న్యాయం చేయలేనన్నారు. టీడీపీ పార్టీకి రాజీనామా చేస్తున్నానని.. క్యాడర్‌తో సమావేశమై భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఎన్నికల్లో పోటీ చేయనివ్వకపోవడానికి కారణాలను చంద్రబాబు చెప్పడం లేదని పేర్కొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- ఎన్నికల ప్రవర్తనా నియమావళి తప్పక పాటించాలి
- భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్





సంగారెడ్డి, అక్టోబర్ 30, (మనం న్యూస్): రాష్ట్రంలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. సోమవారం ఆయన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమీషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదల అవుతుందని, నవంబర్ 3 నుండి నవంబర్ 10వ తేదీ వరకు నామినేషన్‌ల స్వీకరణకు ఆర్ఓ కార్యాలయంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్‌ల స్వీకరణ సమయంలో సమయ పాలన పాటించాలన్నారు. వచ్చిన ప్రతి నామినేషన్ వివరాలను తప్పకుండా ఆన్‌లైన్‌యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలన్నారు. స్వతంత్ర అభ్యర్థులకు గుర్తింపు లేని పార్టీల అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. నామినేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత అవసరమైన బ్యాలెడ్ పేపర్ల తయారీ, బ్యాలెట్ యూనిట్లు, పోస్టల్ బ్యాలెటు సిద్ధం చేసుకోవాలని, అభ్యర్థుల సమక్షంలో ఈవీయం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ చేపట్టాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన భద్రత కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద జాబితా అభ్యర్థులకు రాజకీయ పార్టీలకు అందించాలని, పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తూచ తప్పకుండా అమలు చేయాలని, సి విజల్ యాప్‌ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు. ఎన్నికల రికార్డులకు సంబంధించి ప్రతి అంశం భద్రపరచాలన్నారు. అక్రమ డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఎన్నికల తనిఖీల్లో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలన్నారు. 10 లక్షల కంటే అధికంగా నగదు జప్తు చేస్తే ఐటి అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిబంధనలకు లోబడి నిర్వహించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ నామినేషన్‌ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను 24 గంటల్లోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎన్నికలు సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తు ప్రణాళికతో పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, రిట్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## మేరీ మిట్టీ మేరా దేశ్ కార్యక్రమానికి కొమురవెల్లి యువకుడు




కొమురవెల్లి, అక్టోబర్ 30, (మనం న్యూస్): భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాలలో భాగంగా 'ఆజాది కా అమృత్ మహోత్సవ్' ముగింపు వేడుకల సందర్భంగా దేశ వ్యాప్తంగా ఢిల్లీలో అక్టోబర్ 30, 31న నిర్వహిస్తున్న 'మేరి మిట్టి మేరా దేశ్' కార్యక్రమానికి కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన కటకం అమరేందర్ ఎంపికైనట్లు సిద్దిపేట జిల్లా నెహ్రూ యువవ కేంద్రం జిల్లా యువజన అధికారి మూల రంజిత్‌రెడ్డి, కార్యక్రమ అధికారి కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అమరేందర్ మాట్లాడుతూ కొమురవెల్లి ఎంపిడిఓ కొమురవెల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి లోకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో సేకరించిన మట్టిని, జిల్లా ఎన్‌వైకె అధికారి రంజిత్‌రెడ్డి కార్యక్రమ అధికారి జి. కిరణ్‌కుమార్ చేతుల మీదుగా తీసుకొని ఢిల్లీకి వెళ్లారు. గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్క వ్యక్తికి నా దేశం నా మట్టి అనే భావన, దేశంలో ఉన్న ప్రతి ఒక్క వ్యక్తి దేశ చరిత్రను, సాధించిన ఘనతను, దేశం కోసం జీవితాలను పణంగా పెట్టి అమరులైన వీరులను ప్రతి ఒక్కరు స్మరించుకొని ఈ కార్యక్రమాన్ని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న మంత్రిత్వ శాఖకు దేశవ్యాప్తంగా స్థానిక సంస్థల నుండి మట్టిని సేకరించి కేంద్ర ప్రభుత్వం మట్టితో 'అమృత వాటిక' (మొక్కలు పెంచే వేదికను) ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇటువంటిగొప్పఅవకాశంరావడంచాలాసంతోషంగా ఉందన్నారు.

## పేదలు ఇండ్లు లేక కమ్యూనిటీ హాళ్లలో ఉంటున్నారు

- రసమయి ప్రజలను దోచుకుంటే నేను ప్రజా సేవకుడిని
- బిఎస్పీ అభ్యర్థి నిషాని రామచంద్రం



బెజ్జంకి, అక్టోబర్ 30, (మనం న్యూస్): బిఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ ప్రజలను మోసం చేసి దోచుకుంటాడని, నేను ప్రజల సేవకుడిని అని బిఎస్పీ అభ్యర్థి అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. సోమవారం వడ్లూరు గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఆయన ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు లేక ప్రజలు కమ్యూనిటీ హాళ్లలోనే ఉంటున్నారన్నారు. బాలకిషన్ మాత్రం ఫామ్‌హౌజ్‌లలో ఉంటున్నారన్నారు. పక్కా ఇండు లేక తాటిపత్రిలు కప్పుకొని ఉంటుంటే మీకు సిగ్గు లేదా అని ప్రశ్నించారు. బాలకిషన్ పెట్టుబడిదారుల డబ్బులతో, అవినీతి డబ్బులతో పోటీ చేస్తే నేను ప్రజల డబ్బులతో పోటీ చేస్తున్నా అన్నారు. అందుకే ప్రజలు ఒక నోటు ఒక ఓటు ఇవ్వండని అన్నారు. ప్రతి ఇంటి నుండి ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చారన్నారు. కాంగ్రెస్, బీజేపి అభ్యర్థులు పదవి దాహంతో మూడు పార్టీలు మారారన్నారు. 20 ఏండ్ల నుండి ఒక్క జెండా ఒకే ఎజెండాతోనే ఉన్నానన్నారు. ఈ ప్రచారంలో జిల్లా కార్యదర్శి ఏగొల్ల వెంకన్న గౌడ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి నిషాని రాజమల్లు, మండల అధ్యక్షులు మాతంగి తిరుపతి, సెక్టార్ మిట్టపల్లి రామచంద్రం, బూత్ అధ్యక్షులు వేమన తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు



బెజ్జంకి, అక్టోబర్ 30, (మనం న్యూస్): బెజ్జంకి మండల పరిధిలోని వీరాపూర్ గ్రామానికి చెందిన బీజేపి కార్యకర్తలు మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని, బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మీరంతా పార్టీలో చేరడం శుభ పరిణామమన్నారు. అభివృద్ధిని చూసి ఓటేయాలని, రాష్ట్రంలో సీఎం కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు.

## ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి అమానుషం

- బెజ్జంకి మండల పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి



బెజ్జంకి, అక్టోబర్ 30, (మనం న్యూస్): మెదక్ ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం ఏచయడం అమానుషమని బెజ్జంకి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డికి వస్తున్న ప్రజాధరణను చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష పార్టీల నాయకులు ఈ ఘాతుకానికి ఒడిగట్టారన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపును ఆపలేరన్నారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం చేసిన, చేయించిన నిందితులను వెంటనే శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

## వ్యయ పరిశీలన బృందాలు పూర్తి అవగాహనతో ఉండాలి

- ఖర్చుల వివరాలు నిష్పక్షపాతంగా నమోదు చేయాలి
- జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



సంగారెడ్డి, అక్టోబర్ 30, (మనం న్యూస్): శాసనసభ సాధారణ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు నిష్పక్షపాతంగా నమోదు చేయాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ కార్యాలయంలో ఆయన వ్యయ పరిశీలన నోడల్ అధికారి, సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వ్యయ పరిశీలన బృందాల పనితీరు, ఆయా పనులపై ఉన్న అవగాహన, నిర్వహిస్తున్న రిజిస్టర్లు తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన ఆమోదమైన, ఆమోదయోగ్యం కాని ఖర్చుల వివరాలను సహాయ వ్యయ పరిశీలకు, అకౌంటింగ్ టీమ్ పారదర్శకంగా నమోదు చేయాలన్నారు. నమోదు చేసిన ఖర్చుకు సంబంధించిన ప్రూఫ్స్ ఫైల్ చేయాలన్నారు. ఎన్నికల కమీషన్ నిబఃనలు తప్పకుండా పాటించాలన్నారు. ర్యాలీలు, సమావేశాలు తదితర ప్రచార ఖర్చులు నిర్ణయించిన ధరల ప్రకారం నమోదుచ ఏయాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి స్థాయి అవగాహనతో, సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా వ్యయ పరిశీలన కమిటీ నోడల్ అధికారి తుమ్మ ప్రసాద్, గ్రీవెన్స్ సెల్ అధికారులు బలరాం, కవిత, సహాయ వ్యయ పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్య పరిష్కరించి పట్టాలిచ్చే వరకు ఓట్లు అడగవద్దు



కొండాపూర్, అక్టోబర్ 30, (మనం న్యూస్): మా భూ సమస్య పరిష్కరించి పట్టాలిచ్చేంత వరకు మా గ్రామానికి ఓట్లు అడగడానికి ఎవరూ రావద్దని కొండాపూర్ మండల పరిధిలోని మాందాపూర్ గ్రామ రైతులు అన్నారు. సోమవారం మాందాపూర్ రైతుల సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేసిన ప్రభుత్వం వెంటనే పట్టాలిచ్చిన తర్వాత ప్రచారానికి రావాలని గ్రామస్తులు అన్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. యాదవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సర్వే నెంబర్ 22లో గత ప్రభుత్వం 2005లో మన్మోహన్‌సింగ్ చేతుల మీదుగా ప్రతి కుటుంబానికి 20 గుంటలు, ఒక ఎకరా చొప్పున ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. అలాగే 2018లో కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూ ప్రక్షాళన పేరుతో మా పట్టాపాస్ పుస్తకాలు నిలిపివేయడం జరిగిందని, గత రెండు మూడు సంవత్సరాలు ఎంఆర్ఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఎలాంటి స్పందన లేదన్నారు. ఇప్పుడున్నటువంటి ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేరు. ఇకనైనా మా సమస్యపై స్పందించి మా అవసరం మీకు కావాలనుకుంటే మా గ్రామంలో ఉన్నటువంటి భూ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని లేని పక్షంలో ఏక కంఠముగా మేము ఏ నిర్ణయం తీసుకోవాలో మేమందరం ఆలోచిస్తున్నామన్నారు. కాబట్టి ఇప్పుడు ఉన్నటువంటి నాయకులు మా వద్దకు రావాలనుకున్నప్పుడు మా సమస్య పరిష్కరించే రీతిగా ప్రయత్నం చేయాలని ఏక కంఠంగా తీర్మానం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె. రాజయ్య, జిల్లా కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, రైతులు అమూర్తమ్మ, శాంతమ్మ, ఏసమ్మ, సుజాత, మరియమ్మ చంద్రయ్య, రామయ్య, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

- బిఆర్ఎస్‌లో చేరిన శివాజీ యూత్ సభ్యులు
- బిఆర్ఎస్ జిల్లా నాయకులు పంజాల శ్రీనివాస్‌గౌడ్



మిరుదొడ్డి, అక్టోబర్ 30, (మనం న్యూస్): జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని బిఆర్ఎస్ జిల్లా నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని కూడవెల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా శివాజీ యూత్ సభ్యులు బీజేపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి యువత బిఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతుందన్నారు. ప్రజలు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి, పిఎసిఎస్ ఛైర్మన్ కైలాష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియకు సిద్ధంగా ఉండాలి

- నోడల్ అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలి
- ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదు
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



సంగారెడ్డి, అక్టోబర్ 30, (మనం న్యూస్): నవంబర్ 3వ తేదీ నుండి శాసనసభ ఎన్నికల నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లాలోని రిటర్నింగ్ అధికారులు నామినేషన్‌ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేసుకొని సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఆయన అధికారులు, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. అభ్యర్థులు నామినేషన్‌ల సమర్పణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమర్పించాల్సిన అఫిడవిట్‌లు, సమర్పించే సమయం వంటి వివరాలను తెలియజేయాలన్నారు. నామినేషన్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని, సువిధ ద్వారా అన్ని రకాల అనుమతులు పొందేందుకు అన్ని పార్టీల అభ్యర్థులకు అవగాహన కల్పించాలని, సి విజిల్ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. పోలింగ్ సమయంలో, పోలింగ్‌కు ముందు రోజు తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టాల్సిన ఏర్పాట్లు, పోలింగ్ రోజు ఎదురయ్యే సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకోవాలో తెలియజేయాలన్నారు. అదేవిధంగా ఓటరు స్లిప్పులు, ఫోటో ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీ నవంబర్ 20 లోగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల వాతావరణం కనిపించేలా సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా బీజేపి ఇంచార్జ్‌గా ప్రభు చావ నియామకం



పటాన్‌చెరు, అక్టోబర్ 30, (మనం న్యూస్): భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్‌గా కర్ణాటక శాసనసభ్యులు ప్రభుచావను నియమించారు. ఈ మేరకు సోమవారం బీజేపి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాకు చెందిన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ముందుకు వెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలు, కాషాయ జెండ ఎగురవేసేందుకు ప్రజల్లోకి బీజేపి పథకాలను తీసుకువెళ్లాల్సిన ప్రణాళికలపై చర్చించారు. నియోజకవర్గంలో నందీశ్వర్‌గౌడ్ బరిలో ఉండగా అభ్యర్థిని ఎలా గెలిపించాలనో చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ జె. రంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, పటాన్‌చెరు ప్రబారి దిలీప్ నాయక్, బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆడెల్లి రవిందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యు సహదేవ్, జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు మాధురి ఆనంద్, కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపాలిటీ మహిళా మోర్చ అధ్యక్షురాలు మాధురి ఆనంద్, కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో అంశాల పర్యవేక్షణకు సోషల్ మీడియా సెల్

- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్



సంగారెడ్డి, అక్టోబర్ 30, (మనం న్యూస్): సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎన్నికలతో ముడిపడిన జిల్లాకు చెందిన అంశాలను పర్యవేక్షించడానికి జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో సోషల్ మీడియా సెల్ 24 గంటలు పని చేస్తుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోషల్ మీడియా సెల్ సిబ్బంది ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఎన్నికలతో ముడిపడిన అంశాలను నిత్యం నిశితంగా పరిశీలన చేస్తూ ఎలాంటి ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడినా, ఫేక్ న్యూస్ ప్రచారం చేసినా, అభ్యంతరకర వీడియోలు, సందేశాలు తదితరాలపై ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతందన్నారు. ప్రతి పౌరుడు తమ దృష్టికి వచ్చిన ఎన్నిక ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలను జిల్లా సోషల్ మీడియా సెల్ వాట్సప్ నెంబర్ 89774 85055 నెంబర్‌కు వివరాలు తెలపాలన్నారు.

## మానవత్వం చాటిన సిపిఐ నేత



చేర్యాల, అక్టోబర్ 30, (మనం న్యూస్): చేర్యాల పట్టణ కేంద్రంలో అనాథ మహిళ రోడ్డుపై దొరికిన అరటి పండ్లను తి నుకుంటూ జీవనం గడుపుతున్న అనాథ మహిళకు మూడు పూటలా భోజనాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అ శోక్ భోజనాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. దీంతో పలువురు ఆయనను అభినందించారు.

## నేడు డయల్ యువర్ ఆర్.యం కార్యక్రమం

సంగారెడ్డి, అక్టోబర్ 30, (మనం న్యూస్): జిల్లాలోని ప్రయాణీకులు వారి సందేహాలను నివృత్తి చేసుకునేందుకు గాను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మెదక్ రీజియన్ రీజనల్ మేనేజర్ ఆధ్వర్యంలో నేడు మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు డయల్ యువర్ ఆర్.యం. కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు రీజియన్ పరిధిలని సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలోని ప్రయాణీకులు వారి సూచనలు, సలహాలను 85003 76267 నెంబర్‌కు ఫోన్ ద్వారా తెలియజేయాలని కోరారు.

# లంకకు ఫరూఖీ దెబ్బ.. అఫ్ఘాన్ టార్గెట్ ఎంతంటే..!



మహారాష్ట్రలోని పూణే వేదికగా శ్రీలంక – అఫ్గానిస్తాన్ మధ్య జరుగుతున్న 30వ లీగ్ మ్యాచ్లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన లంక తడబడింది. ఆ జట్టులో ఒక్కరంటే ఒక్క బ్యాటర్ కూడా అర్ధ సెంచరీ చేయలేకపోవడంతో లంకేయులు నిర్ణీత 50 ఓవర్లలో 241 పరుగులకే ఆలౌట్ అయింది. ఓపెనర్ పతుమ్ నిస్సంక (60 బంతుల్లో 46, 5 ఫోర్లు) టాప్ స్కోరర్. అఫ్గాన్ బౌలర్లలో ఫజల్లా ఫరూఖీ నాలుగు వికెట్లు తీసి లంక పతనాన్ని శాసించాడు. ఆదినుంచి లంకను కట్టడి చేసిన అఫ్గానిస్తాన్.. ఈ మెగా టోర్నీలో మూడో విజయం సాధిస్తే పాకిస్తాన్, శ్రీలంకను దాటి ఐదో స్థానానికి చేరే అవకాశం ఉంటుంది. ఈ మ్యాచ్లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న లంకకు శుభారంభం దక్కలేదు. ఓపెనర్ దిముత్ కరుణరత్నె (15) విఫలమవగా కెప్టెన్ కుశాల్ మెండిస్ (50 బంతుల్లో 39, 3 ఫోర్లు), పతుమ్ నిస్సంక రెండో వికెట్కు 62 పరుగులు జోడించారు. లంకను నిలబెడతారనుకున్న ఈ జోడీని అజ్మతుల్లా విడదీశాడు. నిస్సంక నిష్క్రమించినా కుశాల్.. మిడిలార్డర్ బ్యాటర్ సదీర సమరవిక్రమ (40 బంతుల్లో 36, 3 ఫోర్లు) లు మూడో వికెట్కు 50 పరుగులు జతచేశారు. కానీ ఐదు పరుగుల వ్యవధిలో ఈ ఇద్దరూ నిష్క్రమించడంతో లంక కష్టాల్లో పడింది. మిడిలార్డర్లో చరిత్ అసలంక (28 బంతుల్లో 22, 2 ఫోర్లు), ధనంజయ డిసిల్వ (14)లు పెద్దగా ప్రభావం చూపలేదు. ఏంజెలో మాథ్యూస్ (26 బంతుల్లో 23, 1 ఫోర్, 1 సిక్స్) చివరిదాకా ఉన్నా అతడు బ్యాట్ ఝుళిపించలేకపోయాడు. లంక లోయరార్డర్ బ్యాటర్ దుష్మంత చమీర (1) విఫలమైనా మహీశ్ తీక్షణ (31 బంతుల్లో 29, 3 ఫోర్లు) ఆదుకోవడంతో లంక స్కోరు 200 మార్కు దాటింది.అఫ్గాన్ బౌలర్లలో ఫజల్లా ఫరూకీ పది ఓవర్లలో 34 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీయగా ముజీబ్ ఉర్ రెహ్మాన్ పది ఓవర్లు వేసి 38 పరుగులే ఇచ్చి రెండు వికెట్లు తీశాడు. రషీద్ ఖాన్, అజ్మతుల్లా ఒమర్జాయ్లు తలా ఓ వికెట్ పడగొట్టారు.

# ఆ ఒక్కడి వల్లనే ఇంగ్లండ్ ఇలా ఆడుతోంది




ఈ వరల్ కప్లో పేరు గొప్ప ఊరు దిబ్బ అనే సామెతకు అద్దం పడుతున్న జట్టు ఇంగ్లండ్. డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలో దిగిన ఇంగ్లండ్ అత్యంత దారుణమైన ప్రదర్శన చేస్తోంది. ఇప్పటి వరకు ఆరు మ్యాచులు ఆడిన ఈ జట్టు కేవలం ఒక్క మ్యాచ్లో మాత్రమే విజయం సాధించింది. ఈ విజయంతో గాడిన పడిందని ఫ్యాన్స్ అనుకున్నారు. కానీ తమ పద్దతి మారలేదని ఇంగ్లండ్ నిరూపించుకుంది. శ్రీలంక చేతిలో దారుణంగా ఓడి, భారత్ను ఢీకొట్టేందుకు లక్నో చేరుకుంది. ఈ మ్యాచులో భారత్ను తక్కువ స్కోరుకే కట్టడి చేసినా కూడా.. మరోసారి ఇంగ్లండ్ బ్యాటర్లు దారుణంగా ఫెయిలయ్యారు. దీంతో ఆ జట్టు ఏకంగా 100 పరుగుల తేడాతో చిత్తుగా ఓడింది. ఈ క్రమంలో ఇంగ్లండ్ స్టార్ జో రూట్ వల్లనే ఆ టీం ఇలా ఫెయిలవుతోందని టీమిండియా లెజెండ్ గౌతం గంభీర్ అన్నాడు. దీనికి తన వద్ద సరైన కారణం కూడా ఉందన్నాడు. 'ఇంగ్లండ్ బ్యాటింగ్ లైనప్ను ఒకసారి చూడండి. అందరూ చాలా ఎగ్రెసివ్గా ఆడేవాళ్లే. కానీ రూట్ అలాంటి ప్లేయర్ కాదు. అందుకే అతని ఫామ్ వల్లనే ఇంగ్లండ్ ఓడిపోతుందని అంటున్నా' అని గంభీర్ వివరించాడు. 'రూట్ ఫామ్లో లేకపోవడం ఆ జట్టు బ్యాటింగ్ లైనప్ను ఇబ్బంది పెడుతోంది. ఆ టీంలో రూట్ యాంకర్ రోల్ పోషించాల్సిన ప్లేయర్. అతని చుట్టూ మిగతా వాళ్లు ఎగ్రెసివ్గా ఆడుకుంటారు. వాళ్లకు ఆ స్వేచ్ఛ రావాలంటే రూట్ ఆడాలి. అతను ఆడకపోతే మిగతా వాళ్లంతా తేలిపోతారు. సీమర్, స్వింగింగ్ డెలివరీలను ఎదుర్కొంటూ ఒత్తిడిని తట్టుకోవడం అందరి వల్లా కాదు' అని గంభీర్ చెప్పాడు. ఈ వరల్ కప్పు రూట్ చక్కగానే ఆరంభించాడు. బంగ్లాదేశ్, న్యూజిల్యాండ్పై హాఫ్ సెంచరీలు బాదాడు. కానీ ఆ తర్వాత సడెన్గా అతని ఫామ్ పూర్తిగా పోయింది. మొత్తం ఆరు మ్యాచుల్లో 175 పరుగులు మాత్రమే చేశాడు. ఇక భారత్పై అయితే తను ఎదుర్కొన్న తొలి బంతికే అవుటయ్యాడు.

# శ్రీలంకకు భారీ షాక్.. అంకుల్ పెర్సీ అస్తమయం



వన్డే వరల్ కప్లో పడుతూ లేస్తూ ప్రయాణం చేస్తున్న శ్రీలంకకు మరో భారీ షాక్ తాకింది. సుమారు ఐదు దశాబ్దాలుగా శ్రీలంక క్రికెట్కు అతిపెద్ద ఫ్యాన్.. ఆ జట్టు ఎక్కడ క్రికెట్ ఆడితే అక్కడికి వెళ్లి లంకేయులకు మద్దతునిచ్చే అంకుల్ పెర్సీ (డబ్ల్యూ. డి. పెర్సీ జిమ్సన్ మెండిస్ అబేసేకర) కన్నుమూశారు. 87 ఏండ్ల వయసున్న అంకుల్ పెర్సీ గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్నారు. సోమవారం ఆయన తుది శ్వాస విడిచారు. ఈ మేరకు లంక మాజీ క్రికెటర్లు ఆయన మృతికి సంతాపం తెలుపుతూ ఆయనతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటున్నారు. స్వదేశంతో పాటు విదేశాల్లో లంక జట్టు ఎక్కడ క్రికెట్ ఆడితే అక్కడికి వెళ్లి శ్రీలంక జెండాను ఊపుతూ ఆటగాళ్లకు మద్దతునిచ్చే అంకుల్ పెర్సీ ఏడాదిన్నర కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ మేరకు శ్రీలంక క్రికెట్ ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం కూడా చేసింది.

### ప్యూర్ క్రికెట్ ఫ్యాన్..

1936, జూలై 30న లంకలోని బూసాలో జన్మించిన పెర్సీ చిన్ననాటి నుంచే క్రికెట్పై మక్కువ పెంచుకున్నారు. 1948లో ఆస్ట్రేలియా జట్టు లంక (అప్పుడు ఆల్ సిలోన్ పేరు మీద ఆడారు) పర్యటనకు వచ్చినప్పుడు సర్ డాన్ బ్రాడ్మన్ ఆటను చూసి ఆట పట్ల ఆసక్తి పెంచుకున్నారు. కాలేజీ రోజుల్లోనే ఆయన కొలంబోలోని సెయింట్ అలోయూసిస్ కళాశాల తరపున ఆడుతూ తన జట్టుకు సారథిగా కూడా వ్యవహరించారు. ఇదే క్రమంలో లంక జట్టుకు 1979 నుంచి సపోర్టర్గా ఉన్నారు. 2020 వరకూ ఆయన లంకకు బిగ్గెస్ట్ సపోర్టర్. శ్రీలంక ఆటగాళ్లతో అతడికి సత్సంబంధాలున్నాయి.

### ఇంటికెళ్లి కలిసిన రోహిత్..

భారత క్రికెటర్లు విరాట్ కోహ్లీతో పాటు మహేంద్ర సింగ్ ధోనీలు పలు సందర్భాలలో పెర్సీని కలిశారు. 2015లో భారత జట్టు శ్రీలంకలో పర్యటించినప్పుడు కోహ్లీ.. పెర్సీని టీమిండియా డ్రెస్సింగ్ రూమ్కు ఆహ్వానించాడు. కొద్దిరోజుల క్రితమే ఆసియా కప్ ఆడేందుకు శ్రీలంకకు వెళ్లిన భారత సారథి రోహిత్ శర్మ అంకుల్ పెర్సీని కలిసిన విషయం తెలిసిందే. పెర్సీ తన కొడుకు (సంపత్ గారీఫిల్డ్)కు పుట్టిన పిల్లలకు క్రికెటర్ల పేర్లు కలిసేలా నామకరణం చేయడం గమనార్హం. సర్ గారీఫీల్ సోబర్స్తో పాటు సచిన్ టెండూల్కర్ను అమితంగా ఇష్టపడే పెర్సీ.. ఇద్దరు మనవలకు అవింకా గారీఫిల్డ్, సచింక అని పేర్లు పెట్టారు.

# కోహ్లీ బర్త్ డే రోజే ఇండియా-సౌతాఫ్రికా మ్యాచ్..

## గట్టిగా ప్లాన్ చేస్తున్న ఈడెన్ గార్డెన్

భారత క్రికెట్ జట్టు వెటరన్ బ్యాటర్ విరాట్ కోహ్లీ త్వరలోనే 35వ పడిలోకి అడుగిడబోతున్నాడు. నవంబర్ 5న అతడి పుట్టినరోజు అన్న సంగతి కోహ్లీ ఫ్యాన్స్కు ప్రత్యేకంగా చెప్పాల్సిన లేదు. అయితే ఈసారి కోహ్లీ బర్త్డే మరింత స్పెషల్ కానుంది. అదే రోజు వన్డే వరల్ కప్లో భాగంగా భారత్.. ఈడెన్ గార్డెన్ వేదికగా దక్షిణాఫ్రికాతో మ్యాచ్ ఆడబోతున్నది. ఈ నేపథ్యంలో బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ (క్యాబ్) కోహ్లీకి సర్ప్రైజ్ ఇచ్చేందుకు రెడీ అయ్యింది. రన్ మిషీన్ బర్త్ డేను వినూత్నంగా నిర్వహించేందుకు గాను స్టేడియంలో మ్యాచ్ చూసేందుకు వచ్చే ప్రేక్షకులందరికీ (సుమారు 70 వేలు) కోహ్లీ ఫేస్ మాస్కులను అందించనుంది. అంతేగాక ఇన్నింగ్స్ మధ్యలో ఫైర్ వర్క్స్, ప్రత్యేకమైన లేసర్ షోను ఏర్పాటు చేయనుంది. ఇది ముగిశాక కోహ్లీ కోసం ప్రత్యేకంగా ఆర్డర్ ఇచ్చిన కేక్ను అతడి చేతుల మీదుగా కట్ చేయించేందుకు క్యాబ్ సన్నాహకాలు చేస్తోంది.

ఈ మేరకు క్యాబ్ అధ్యక్షుడు స్నేహశీశ్ గంగూలీ ఈ విషయాన్ని కన్ఫమ్ చేశాడు. 'అవును.. మేం విరాట్ కోహ్లీ పుట్టినరోజును ఘనంగా నిర్వహించబోతున్నాం. కోహ్లీ కోసం ప్రత్యేక కేక్ కూడా తయారు చేయించాం. ప్రస్తుతానికి నేను అందుకు సంబంధించిన ఫోటోలను మీకు ఇవ్వలేను. కానీ అది అందరినీ సర్ప్రైజ్ చేసేలా ఉంటుందని మాత్రం హామీ ఇస్తున్నా. ఇన్నింగ్స్ మధ్యలో ఫైర్ వర్క్స్, లైటింగ్ షో కూడా ప్లాన్ చేశాం. సుమారు 70 వేల కోహ్లీ ఫేస్ మాస్కులను అందించబోతున్నాం..' అని తెలిపాడు. నవంబర్ ఐదున ఈడెన్ గార్డెన్లో పూర్తిస్థాయిలో అటెండెన్స్ ఉంటుందని క్యాబ్ భావిస్తోంది. కాగా వన్డేలలో 48 శతకాలు పూర్తిచేసిన కోహ్లీ.. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ 49 సెంచరీల రికార్డును ముంబైలో పూర్తి చేసి ప్రతిష్టాత్మక ఈడెన్ గార్డెన్స్లో 50వ సెంచరీ చేయాలని కోల్కతా అభిమానులు ఆశగా ఎదురు చూస్తున్నారు.




# సీతారామం బ్యూటీ తెలుగింటి కోడలు కాబోతుందా?

సీతారామం' చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకుల హదయాలను గెలుచుకుంది మరాఠీ సోయగం మృణాల్ ఠాకూర్. ప్రస్తుతం ఈ భామ తెలుగుతో పాటు హిందీలో కూడా భారీ అవకాశాలను దక్కించుకుంటున్నది. ప్రస్తుతం ఈ అమ్మడు తెలుగులో నాని, విజయ్ దేవరకొండ చిత్రాల్లో కథానాయికగా నటిస్తున్నది. ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీపై అల్లు అరవింద్ చేసిన వ్యాఖ్యలు టాలీవుడ్లో హాట్ టాపిక్గా మారాయి. టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ అరవింద్ తాజాగా సైమా వేడుకలో మృణాల్ ఠాకూర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. గతంలో లావణ్య త్రిపాఠిను హైదరాబాద్కు వచ్చేయమ్మా అని దీవిస్తే తాను తెలుగింటి కోడలు అయిందని, ఇప్పుడు మనాళ్ను కూడా అలాగే దీవిస్తున్నానని అరవింద్ తెలిపారు. దాంతో మనాళ్ ఎవరైనా తెలుగు హీరోతో ప్రేమలో ఉన్నారా అని పలువరు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం మనాళ్ థాకూర్ క్రేజ్ సౌత్ ఇండస్ట్రీలో బీభత్సంగా ఉంది. మరీ ముఖ్యంగా ఇటీవలే రిలీజైన హాయ్ నాన్న టీజర్లో మృనాళ్ను చూసి మురిసిపోతున్న యూత్ ఎందరో. అంతేకాకుండా విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్లోనూ రెప్పపాటు మెరిసింది. ఇక ఈ రెండు సినిమాలు హిట్టయితే మట్టుకు మనాళ్ క్రేజ్ పెరిగినట్లే. దీనితో పాటుగా తమిళంలో శివ కార్తికేయన్- ఏ.ఆర్ మురుగదాస్ కాంబోలో తెరకెక్కుతున్న సినిమాలోనూ మనాళ్నే హీరోయిన్గా ఫైనల్ చేసినట్లు తెలుస్తుంది.



# కంగనా రనౌత్‌కు షాక్ మీద షాక్



బాలీవుడ్ 'క్వీన్' కంగనా రనౌత్కు సినిమాలు కలిసిరావడం లేదు. ఆమె చేస్తున్న సినిమాలు వరుసగా నిరాశపరుస్తున్నాయి. గత కొన్నాళ్ళుగా ఆమె నటించిన ఒక్క చిత్రం కూడా బాక్సాఫీసు ముందు నిలబడలేకపోయింది. ఇటీవలే చంద్రముఖి 2 చేసింది. డిజాస్టర్ ఫలితం వచ్చింది. చంద్రముఖి 2 నుంచి తేరుకోకముందే కంగనాకు మరో పరాజయం ఎదురైయింది. కంగనా ప్రధాన పాత్రలో సర్వేష్ మేవారా దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'తేజస్'. భారత వాయుసేన కథా నేపథ్యంగా ఈ సినిమా తెరకెక్కింది. ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాకి డిజాస్టర్ ఫలితం వచ్చింది. సినిమా చూసిన ప్రేక్షకులు పెదవి విరిచారు. బేసిగ్గా కంగనా సినిమాకి విమర్శకులు ప్రసంశలు దక్కుంతుటాయి. కానీ తేజస్ విషయానికి వచ్చేసరికి వాళ్ళని కూడా మెప్పించలేకపోయింది. ఇక కలెక్షన్స్ చూస్తే బడ్జెట్కి బాక్సాఫీసు నెంబర్స్కి పొంతన లేదు. రెండో రోజు నుంచే నెంబర్స్ దారుణంగా పడిపోయాయి. ఈ ఏడాది డిజాస్టర్స్లో తేజస్ కూడా చేరిపోయిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

మనం సినిమా

manamcinema

# ఇద్దరు స్టార్ హీరోలను ఆప్షన్‌గా పెట్టుకున్న సురేందర్ రెడ్డి..

ఏజెంట్ సినిమా సురేందర్ రెడ్డిని పాతాళానికి పడేసింది. ఎంతలా ఉంటే సినిమా వచ్చి నెలలు దాటుతున్నా.. ఇంకా తదుపరి సినిమాపై ఎలాంటి క్లారిటీ లేదు. మరో వైపు అఖిల్ పరిస్థితి కూడా అంతే ఉంది. ఇక డైరెక్టర్ సురేందర్ రెడ్డి వీలైనంత త్వరగా నెక్స్ట్ సినిమాను ప్రకటించేస్తే బెటర్. ఏజెంట్ రిలీజ్ అయ్యే ముందు వరకు సురేందర్ రెడ్డి సినిమాలకు ఒక క్రేజ్ ఉండేది. స్టైలిష్ యాక్షన్ సినిమాలను తెరకెక్కించడంలో ఆయనకు సాటి ఎవరూ లేరనేది ఇండస్ట్రీ పెద్దలే తీర్మానించారు. ఆయన ఫ్లాప్ సినిమాలు సైతం బాక్సాఫీస్ దగ్గర కోట్లు కొల్ల గొట్టిన సందర్భాలున్నాయి. అలాంటిది ఒక్క ఏజెంట్ సినిమాతో ఇన్నాళ్లు సంపా దించుకున్న పేరు ఒక్కసారిగా కనుమరుగైపోయింది. ప్రస్తుతం ఈ దర్శకుడు అర్జెంటుగా ఓ సినిమాను పట్టాలెక్కించాలి. కాగా ఏజెంట్ కొట్టిన దెబ్బకి ఇప్పుడున్న స్టార్ హీరోలెవ్వరు చాన్స్ ఇచ్చేలా కనిపిం చడం లేదు. దాంతో సురేందర్ రెడ్డి సీనియర్ హీరోతో చర్చలు జరుపుతు న్నారు. ఇంతకీ ఆ సీనియర్ హీరో ఎవరా అనుకుంటున్నారా? అతనే వెంకటేష్. ఈ కాంబోలో సినిమాపై ఎప్పటి నుంచో వస్తున్న వార్తలే అయిన.. ఇప్పుడు పక్కాగా ఈ కాంబో సెట్స్ మీదకు వెళ్తుందని ఇన్సైడ్ టాక్. అయితే ప్రస్తుతం వెంకటేష్ సైంధవ్ సినిమాతో బిజీగా ఉన్నాడు. వచ్చే ఏడాది సంక్రాంతికి రిలీజ్ కాబోతున్న ఈ సినిమాకు హిట్ సిరీస్ సైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నాడు. మరోవైపు చియాన్ విక్రమ్కు కూడా సురేందర్ రెడ్డి ఓ కథను వినిపించాడట. ఇక విక్రమ్కు కూడా కథ బాగా నచ్చిందట. అయితే ప్రస్తుతం విక్రమ్ చేతిలో రెండు సినిమాలున్నాయి. అందులో తంగళాన్ షూటింగ్ పూర్తి చేసుకోగా.. రీసెంట్గా కొత్త సినిమాను స్టార్ట్ చేశాడు. ఇక దర్శకుడు సురేందర్ రెడ్డి ప్రస్తుతం అటు వెంకటేష్, ఇటు విక్రమ్ కాల్ కోసం ఎదురు చూస్తున్నట్లు సమాచారం.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Nava Telangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godhavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar. 505001, Telangana. Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2017/73893. E-mail Id: editor@manamnews.com.